APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

విలేకరులు కావలెను
స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు
కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి,
వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో
పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు
మండల రిపోర్టర్స్ కావలెను.
స్ఫూర్తి పత్రిక Voice of Truth
గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.
ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు.
కొత్త వారికి అవకాశం కలదు.
ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక : 108 | పేజీలు : 04 వెల రూ. 2/- | శనివారం 13-06-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 108 | PAGES : 04 PRICE : 2 | SATURDAY 13 JUNE 2026

Kurnool Edition | Covering Andhra Pradesh & Telangana |

## సూడాన్‌లో డ్రోన్ దాడిలో 15 మంది మృత్యువాత..

- శ్మశాన వాటికలపైనా బాంబుల వర్షం!
- ఆఫ్రికా దేశమైన సూడాన్‌లో అంతర్యుద్ధం రోజురోజుకూ మరింత భీభత్సంగా మారుతోంది.



ఆఫ్రికా దేశమైన సూడాన్‌లో అంతర్యుద్ధం రోజురోజుకూ మరింత భీభత్సంగా మారుతోంది. అధికారం కోసం అక్కడి అధికారిక సైన్యం పారా మిలటరీ దళాల మధ్య మిగతా 2లో

## తుది ఒప్పందంపై ఇంకా ఎలాంటి ఆమోదం తెలుపలేదు

- ఇరాన్‌పై సైనిక దాడుల ప్రణాళికను రద్దు చేసుకున్న ట్రంప్
- శాంతి ఒప్పందానికి ఇరుపక్షాలు ఆమోదం తెలిపాయని ప్రకటన
- ఇంకా ఏదీ ఖరారు కాలేదన్న ఇరాన్
- చర్చలు జరుగుతున్నా, తుది నిర్ణయం తీసుకోలేదని తెలిపిన టెహ్రాన్



అమెరికా, ఇరాన్ మధ్య నెలల తరబడి కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరదించే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. శాంతి చర్చల్లో పురోగతి లభించిందని, కీలకమైన ముసాయిదా ఒప్పందానికి ఇరుపక్షాలు ఆమోదం తెలిపాయని అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

## ఉత్తర కొరియాపైకి డ్రోన్లు: మాజీ అధ్యక్షుడికి 30 ఏళ్ల జైలు శిక్ష

- దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు యూన్‌కు 30 ఏళ్ల జైలు
- ఉత్తర కొరియాపై డ్రోన్ల పంపిన కేసులో సియోల్ కోర్టు తీర్పు
- మార్షల్ లా విఫలం కావడంతో కుట్రకు తెరలేపారని నిర్ధారణ



దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌కు న్యాయస్థానంలో మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఉత్తర కొరియా రాజధాని ప్యాంగాంగ్‌పైకి సైనిక డ్రోన్లను పంపిన కేసులో సియోల్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ కోర్టు ఆయనకు శుక్రవారం మిగతా 2లో

### పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్

## విజయవంతం చేయాలి



- భారతీయ జనతా పార్టీకి కార్యకర్తలే బలమని, సిద్ధాంతాలు మరియు సేవా భావంతో కూడిన సమర్థ కార్యకర్తల నిర్మాణమే పార్టీ విజయానికి పునాది అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.
- పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్--2026లో భాగంగా జిల్లాల్లో కొనసాగుతున్న ప్రశిక్షణ వర్గాల పురోగతిపై రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.

భారతీయ జనతా పార్టీకి కార్యకర్తలే బలమని, సిద్ధాంతాలు మరియు సేవా భావంతో కూడిన సమర్థ కార్యకర్తల నిర్మాణమే పార్టీ విజయానికి పునాది అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మిగతా 2లో

## ప్రజల నమ్మకాన్ని పొందాం...

# నిలబెట్టుకుంటాం


- కూటమిది పాజిటివ్ పాలిటిక్స్... గొడ్డలి పార్టీది పాయిజన్ పాలిటిక్స్
- నాడు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు... నేడు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
- రాజధానిపై మూడు ముక్కలాట... మావిగనో...? వాటికనో...?
- ఎమ్మెల్యేలు ప్రజా సేవకులే కానీ పెత్తందారులు కాదు
- ఎవరు తప్పు చేసినా వదిలిపెట్టను... చర్యలుంటాయ్
- 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి
- ఏపీలో రెండేళ్లు పూర్తి చేసుకున్న ఎన్డీఏ ప్రభుత్వం
- గత ప్రభుత్వం మిగిల్చిన సవాళ్లను అధిగమించామన్న సీఎం
- అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అందించడమే లక్ష్యమని వెల్లడి
- ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు
- అమెరికా క్షిపణి దాడిలో మెరైన్ ఇంజినీర్ పట్నాల సురేష్ మృతి... చంద్రబాబు తీవ్ర విచారం
- ఒమన్ తీరంలో ఆయిల్ ట్యాంకర్‌పై క్షిపణి దాడి
- దాడిలో విశాఖకు చెందిన చీఫ్ ఇంజినీర్ సురేష్ మృతి

### ఎంతో చేశాం... మరింతగా అభివృద్ధి చేస్తాం

### కేంద్ర సాయాన్ని, ప్రధాని మోదీ చేయూతను మరువలేం

### మేనిఫెస్టో అమలుపై చర్చకు సిద్ధం

2024 ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను గెలుపుగా కాకుండా... బాధ్యతగా భావిస్తూ పాలన మొదలు పెట్టామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రెండేళ్ల పాలనపై ప్రజల్లో నమ్మకం కలిగింది. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన కొనసాగిస్తామని సీఎం వెల్లడించారు. శుక్రవారం చంద్రగిరి నియోజకవర్గం దామినీడులో రెండేళ్ల పాలనపై జరిగిన విజయోత్సవ సభకు సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి సంక్షేమం పేరుతో చేపట్టిన ఈ సభలో పవన్ కళ్యాణ్ సహకారంతో మిగతా 2లో



## ఒమన్ తీరంలో నౌకపై దాడి.. సురేష్ మృతి పట్ల వైఎస్ జగన్ దిగ్భ్రాంతి



- ఒమన్ తీరంలో భారతీయులు ప్రయాణిస్తున్న నౌకపై జరిగిన దాడి ఘటనలో వైజాగ్‌కు చెందిన మెరైన్ ఇంజినీర్ సురేశ్ పట్నాల మృతిచెందడం అత్యంత విషాదకరమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.
- ఈ ఘటనలో ముగ్గురు భారతీయులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, వారిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సురేశ్ పట్నాల ఉండటం మరింత కలచివేసిందని అన్నారు.


ఒమన్ తీరంలో భారతీయులు ప్రయాణిస్తున్న నౌకపై జరిగిన దాడి ఘటనలో వైజాగ్‌కు చెందిన మెరైన్ ఇంజినీర్ సురేశ్ పట్నాల మిగతా 2లో

### 'సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా

# ప్రజల్ని దగా చేశారు.

### 'రెండేళ్లలోనే బాబు పాలనపై జనం విసిగిపోయారు'

- సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను చంద్రబాబు దగా చేశారని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు.
- గత రెండేళ్లుగా చంద్రబాబు పాలనలో దోపిడీ, హింస కొనసాగుతోంది.
- చంద్రబాబుకు రాజకీయంగా ఇదే లాస్ట్ టర్మ్. చంద్రబాబు పాలన అవినీతిలో కొత్త రికార్డులు సృష్టిస్తోందన్నారు.'



సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను చంద్రబాబు దగా చేశారని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మిగతా 2లో

### ఆ విషయంలో తగ్గేదేలే..

## నీతి ఆయోగ్ భేటీలో సీఎం విజయ్



ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో తమిళనాడు సీఎం విజయ్ కీలక డిమాండ్లు లేవనెత్తారు. వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పరీక్షను తీవ్రంగా వ్యతిరేకించిన విజయ్.

ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ మిగతా 2లో

## ప్రజల తీర్పే చరిత్రను మార్చింది..

# ఏపీ పునర్నిర్మాణానికి కూటమి కట్టుబడి ఉంది

### ప్రజాస్వామ్యంలో తుది నిర్ణేతలు ప్రజలే

- రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కూటమి ఏర్పడిందని స్పష్టీకరణ
- ఎన్నికల హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి
- విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకున్నామని వ్యాఖ్య
- ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలేనని, వారి తీర్పును మించిన శక్తి ఏదీ లేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.



ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలేనని, వారి తీర్పును మించిన శక్తి ఏదీ లేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు కేవలం ప్రభుత్వ మార్పునకు మాత్రమే పరిమితం కాలేదని, రాష్ట్ర భవిష్యత్తుకు కొత్త దిశను నిర్దేశించిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం కోసం మిగతా 2లో

## సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్..

## 24 నెలలు 24 మోసాలు..




- అప్పులు ఫుల్ అభివృద్ధి నిల్.. ప్రచారం పీక్స్ పరిపాలన వీక్
- రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సాధించిన ఘనత ఇదే. పాలనంతా మాయాబజార్.. మోసాలమయం. విజన్ లేదు విజ్డం అంతకన్నా లేదు.

రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సాధించిన ఘనత ఇదే. పాలనంతా మాయాబజార్.. మోసాలమయం. విజన్ లేదు విజ్డం అంతకన్నా లేదు. బాబు షూరిటీ లేదు.. భవిష్యత్ కి గ్యారెంటి లేదు. పునర్ నిర్మాణం జరగలేదు..పునరంకితానికి దిక్కులేదు. మిగతా 2లో

### జగన్ పేరులో 'జీ' అంటే 'జెన్ జీ' కాదు.. గొడ్డలి..

# విధ్వంసమే ఆయన ఎజెండా

- రూ. లక్ష కోట్లతో 'మిషన్ రాయలసీమ' ప్రాజెక్టును ప్రారంభిస్తామన్న మంత్రి
- జగన్‌కు క్రెడిట్ చోరీ డిజార్డర్ (సీసీడీ) అనే జబ్బు ఉందంటూ సెటైర్లు
- చిన్నప్పుడు టీచర్లు కొట్టారనే కోపంతోనే జగన్ డీఎస్సీపై పగబట్టారని ఎద్దేవా
- ప్రజాప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో దాడులు, కబ్జాలు, హత్యలు లేవన్న లోకేశ్
- డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్‌తో ఏపీలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్న మంత్రి
- రాయలసీమను 'రాయల్ సీమ'గా మార్చడమే తమ ప్రభుత్వ ధ్యేయమని, ఇందుకోసం రూ.లక్ష కోట్ల భారీ బడ్జెట్‌తో 'మిషన్ రాయలసీమ' ప్రాజెక్టును చేపట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు.
- ఈ ప్రాజెక్టు దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
- రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తిరుపతిలో నిర్వహించిన విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి లోకేశ్ పాల్గొన్నారు.

### జగన్‌కు సీసీడీ జబ్బుంది.. జీ అంటే గొడ్డలి

### రెండేళ్ల పాలనలో ప్రశాంతత


### డీఎస్సీపై జగన్ విమర్శలు.. రాజ్యాంగంపై దాడి



రాయలసీమను 'రాయల్ సీమ'గా మార్చడమే తమ ప్రభుత్వ ధ్యేయమని, ఇందుకోసం రూ.లక్ష కోట్ల భారీ బడ్జెట్‌తో 'మిషన్ రాయలసీమ' ప్రాజెక్టును చేపట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఈ ప్రాజెక్టు దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తిరుపతిలో నిర్వహించిన విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్ష నేత జగన్ పై తీవ్రస్థాయిలో మిగతా 2లో

## ప్యాకేజీ స్టార్ కాదు..

## ఇప్పుడు క్యాబేజీ స్టార్!



- సూపర్ సిక్స్ హామీలన్నీ గాలికి కొట్టుకుపోయానని.. వెన్నుపోటు వీరుడు చంద్రబాబు మహిళలను సైతం మోసం చేశారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి రోజా అన్నారు.
- నగిరి నియోజకవర్గంలో ఆమె ఆధ్వర్యంలో గురువారం వైఎస్సార్‌సీపీ "వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమం నిర్వహించారు. మిగతా 2లో

## సూడాన్‌లో డ్రోన్ దాడిలో 15 మంది మృత్యువాత..

మూడేళ్లుగా సాగుతున్న ఆధిపత్య పోరులో ఏ పాపమూ తెలియని సామాన్య ప్రజలు బలైపోతున్నారు.ఈ డ్రోన్ దాడులు ఎంత ఘోరంగా జరిగాయంటే.. సైనిక స్థావరాలతో పాటు సామాన్య ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను కేటుగాళ్లు లక్ష్యంగా చేసుకున్నారు. నగరంలోని ఒక గ్యాస్ స్టేషన్, నిత్యావసరాలు తీసుకెళ్తున్న ఆహార ట్రక్కుపై డ్రోన్లు బాంబుల వర్షం కురిపించాయి.అంతటితో ఆగకుండా, మరణించిన వారి అంత్యక్రియలు నిర్వహించే శ్మశాన వాటిక వద్ద ఉన్న ప్రజలపై కూడా దాడులు జరగడం అక్కడి భయానక పరిస్థితికి అద్దం పడుతోంది. గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రులకు తరలించగా, వారిలో పలువురి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని వైద్య వర్గాలు వెల్లడించాయి. దీనివల్ల మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది.

## తుది ఒప్పందంపై ఇంకా ఎలాంటి ఆమోదం తెలుపలేదు

డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలోనే ఇరాన్‌పై జరపతలపెట్టిన సైనిక దాడులను రద్దు చేసుకున్నట్టు వెల్లడించారు. అయితే, ట్రంప్ ప్రకటనను ఇరాన్ కొట్టిపారేసింది. అమెరికా వాదనలు తొందరపాటు చర్యలని, తుది ఒప్పందంపై ఇంకా ఎలాంటి ఆమోదం తెలుపలేదని స్పష్టం చేసింది. ఈ పరస్పర విరుద్ధ ప్రకటనలతో శాంతి ఒప్పందంపై గందరగోళం నెలకొంది.ఓవల్ ఆఫీస్‌లో విలేకరులతో మాట్లాడిన ట్రంప్, తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో కూడా ఈ విషయంపై పోస్ట్ చేశారు. ఇరాన్‌తో యుద్ధానికి ఇది ఒక గొప్ప పరిష్కారం అని ఆయన అభివర్ణించారు. అమెరికా, ఇరాన్, ఇజ్రాయెల్‌తో పాటు సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, టర్కీ, పాకిస్థాన్, బహ్రెయిన్, కువైట్, జోర్డాన్, ఈజిప్ట్ వంటి పలు గల్ఫ్, ప్రాంతీయ దేశాలు ఈ ఒప్పందానికి సూత్రప్రాయంగా, వివరంగా ఆమోదం తెలిపాయని ఆయన పేర్కొన్నారు. ఒప్పందంపై సంతకాలు కాగానే, ఘర్షణల కారణంగా మూతపడిన కీలకమైన హర్మూజ్ జలసంధిని తిరిగి తెరుస్తారని, ఈ వారాంతంలోనే యూరప్‌లో సంతకాల ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని ట్రంప్ సంకేతాలిచ్చారు.

## ఉత్తర కొరియాపైకి డ్రోన్లు: మాజీ అధ్యక్షుడికి 30 ఏళ్ల జైలు శిక్ష

30 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. దేశంలో విధించిన మార్షల్ లా (సైనిక పాలన) విఫలం కావడంతో ఓ సాకును సృష్టించే ఉద్దేశంలో భాగంగా యూన్ ఈ డ్రోన్ల దాడికి ఆదేశించారని కోర్టు నిర్ధారించింది.2024 అక్టోబర్‌లో చోటుచేసుకున్న ఈ ఘటనలో యూన్ పాత్ర స్పష్టంగా ఉందని న్యాయస్థానం స్పష్టం చేసింది. శత్రువులకు సహకరించడం, అధికార దుర్వినియోగం వంటి అభియోగాల కింద ఆయనను దోషిగా తేల్చింది. ఈ కేసులో యూన్‌తో పాటు మాజీ రక్షణ మంత్రి కిమ్ యోంగ్-హ్యూన్‌కు కూడా 30 ఏళ్ల శిక్ష పడగా, మరికొందరు సైనికాధికారులకు స్వల్పకాలిక శిక్షలను కోర్టు ఖరారు చేసింది.కాగా, 2024 చివర్లో మార్షల్ లా విధించి తిరుగుబాటుకు యత్నించిన కేసులో యూన్ సుక్ యోల్ ఇప్పటికే యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న విషయం తెలిసిందే. నాడు ఆయన మార్షల్ లా విధించారు. కానీ ప్రజాప్రతినిధులు సహా అందరి నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో గంటల వ్యవధిలో దానిని విరమించుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఆయన అభిశంసనకు గురై పదవిని కోల్పోయారు.ఉత్తర కొరియాను రెచ్చగొట్టి, ఆ దేశం నుంచి ప్రతిస్పందన రాబట్టేందుకే 10కి పైగా డ్రోన్లను పంపారని ప్రాసిక్యూటర్లు వాదించారు. తద్వారా ఉద్రిక్తతలు సృష్టించి, రాజకీయ ప్రత్యర్థులను దేశ వ్యతిరేక శక్తులుగా చిత్రీకరించి మార్షల్ లా విధించే పన్నాగం పన్నారని ఆరోపించారు. అయితే, యూన్ తరపు న్యాయవాదులు ఈ ఆరోపణలను తోసిపుచ్చారు. ఉత్తర కొరియా ప్రయోగించిన చెత్త బెలూన్ల వంటి కవ్వింపు చర్యలకు ప్రతిస్పందనగానే డ్రోన్లను పంపామని, ఈ తీర్పుపై అప్పీల్ చేస్తామని వారు పేర్కొన్నారు. దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన అంశం కావడంతో ఈ కేసు విచారణ చాలావరకు రహస్యంగా సాగింది.

## పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ విజయవంతం చేయాలి

పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్--2026లో భాగంగా జిల్లాల్లో కొనసాగుతున్న ప్రశిక్షణ వర్గాల పురోగతిపై రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రశిక్షణ కార్యక్రమాలకు కార్యకర్తల నుంచి విశేష స్పందన లభిస్తోందని, పార్టీ సిద్ధాంతాలు, జాతీయత, సుశాసనం, సేవా కార్యక్రమాలపై సమగ్ర అవగాహన కల్పించే వేదికగా ఈ శిక్షణ శిబిరాలు నిలుస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రతి జిల్లాలో నాణ్యతతో కూడిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, గ్రామ స్థాయి వరకు పార్టీ భావజాలాన్ని తీసుకెళ్లగల నాయకత్వాన్ని తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ప్రశిక్షణ వర్గాల ద్వారా కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సంస్థాగత నైపుణ్యాలు పెంపొందించే దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శిక్షణ పొందిన ప్రతి కార్యకర్త ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేసేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు.సమీక్ష సమావేశంలో జిల్లాల వారీగా జరుగుతున్న శిక్షణ కార్యక్రమాల పురోగతి, హాజరు శాతం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. మిగిలిన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించి మహా అభియాన్‌ను విజయవంతం చేయాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీమతి లక్ష్మీ ప్రసన్న, మట్ట ప్రసాద్, దయాకర్ రెడ్డి పాల్గొని కార్యకర్తలకు మార్గనిర్దేశనం చేశారు. పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లే క్రమంలో ప్రశిక్షణ వర్గాల ప్రాధాన్యతను వివరించి పలు సూచనలు చేశారు.పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సమావేశం పిలుపునిచ్చింది.

## ఒమన్ తీరంలో నౌకపై దాడి.. సురేష్ మృతి పట్ల వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

మృతిచెందడం అత్యంత విషాదకరమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.ఈ ఘటనలో ముగ్గురు భారతీయులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, వారిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సురేశ్ పట్నాల ఉండటం మరింత కలచివేసిందని అన్నారు. ఒక మెరైన్ ఇంజినీర్ ఇలా అకాల మరణం చెందడం దురదృష్టకరమన్నారు. సురేష్‌ను కోల్పోయిన కుటుంబం ఎదుర్కొంటున్న వేదన మాటల్లో చెప్పలేనిదన్నారు.మృతుడు సురేశ్ పట్నాల కుటుంబ సభ్యులకు వైఎస్ జగన్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ తీరని విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని దేవుడు వారికి ఇవ్వాలని కోరారు. సురేశ్ పట్నాల ఆత్మకు శాంతి చేకూరాలని వైఎస్ జగన్ ఆకాంక్షించారు.వైజాగ్‌కు చెందిన మెరైన్ ఇంజినీర్ పత్నాల సురేష్ (44) విధులు నిర్వహించిన నౌకపై ఒమన్ తీరంలో అమెరికా సైన్యం మిస్సైళ్లతో దాడి జరిపింది. ఈ దాడిలో ఆయనతో పాటు మరో ఇద్దరు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన జూన్ 10న హర్మూజ్ జలసంధిలోని ఒమన్ తీరంలో 'ఎంటీ సెట్టిబెల్లో' అనే ఆయిల్ ట్యాంకర్‌పై మిసైల్ దాడి సమయంలో జరిగింది. ఈ నౌక ఇరాన్ నుంచి చమురును దిగుమతి చేసుకుంటూ నిబంధనల్ని ఉల్లంఘించే ప్రయత్నం చేసిందని అమెరికా సైన్యం ఆరోపించింది.ఎంటీ సెట్టిబెల్లో నౌకపై అమెరికా సైన్యం జరిపిన మిసైల్ దాడిలో సురేష్‌తో పాటు హిమాచల్ ప్రదేశ్ నివాసి ఆదిత్య శర్మ (23) ఉన్నారు.

## సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్.. 24 నెలలు 24 మోసాలు..

ఉద్ధరిస్తారని అధికారమిస్తే రాష్ట్ర ప్రజలకు పెట్టినవి పెద్ద పంగనామాలు. కూటమి ఇచ్చిన హామీలు గంపెడు.. అమలు చేసింది చిటికెడు. అబద్ధపు మాటలు చెప్పి, మ్యానిఫెస్టోపై మాట తప్పి, స్వర్ణాంధ్ర సాధన జరిగిందని, సుపరిపాలన సాగుతోందని, అభివృద్ధి, సంక్షేమం పేరిట ..విజయోత్సవ సభలు పెట్టడానికి కూటమి పార్టీలకు సిగ్గుండాలి. నిజాలు దాచి అబద్ధాలు ప్రచారం చేయడమంటే నైతికతకు నీళ్లు వదిలేయడమే. రెండేళ్లుగా ఆరు గ్యారంటీలు అమలుకు నోచుకోలేదు. నెలకు 15 వందలు ఇస్తామని చెప్పిన మహిళాశక్తి పథకానికి దిక్కులేదు. 20 లక్షల ఉద్యోగాల జాడలేదు.. లేకుంటే ఇస్తామని చెప్పిన 3 వేల నిరుద్యోగ బృతికి గతి లేదు. మూడు సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, స్త్రీ శక్తి అంతా సగం సగమే. సూపర్ సిక్స్ ను సూపర్ ఫ్లాప్ చేసి, సూపర్ హిట్ అని చెప్పుకోవడం చంద్రబాబు గారికే సాధ్యం. చేసిన వాగ్దానాలను విలువలేదు . మ్యానిఫెస్టో 143 హామీల అమలుకు అతి గతి లేదు. మెగా డీఎస్సీ దగా డీఎస్సీ చేసి, జాబ్ క్యాలెండర్ ను జాబులు లేని క్యాలెండర్ గా మార్చారు. 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని ఉన్న పెన్షన్లనే ఊడపీకారు. 10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇస్తామని మోసం చేశారు. పేదలకు రెండు లేదా మూడు సెంట్ల భూమి ఇస్తామని మాట తప్పారు. పక్కా ఇండ్లు కట్టిస్తామన్న హామీని తుంగలో తొక్కారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమాన్ని అటకెక్కించారు. కౌలురైతులకు కౌలు కార్డులు దిక్కులేదు. ధరల స్థిరీకరణ అమలు జరగలేదు. రైతులకు సబ్సిడీపై విత్తనాలు, పరికరాలు అందలేదు.

## ప్యాకేజీ స్టార్ కాదు.. ఇప్పుడు క్యాబేజీ స్టార్!

సూపర్ సిక్స్ హామీలన్నీ గాలికి కొట్టుకుపోయానని.. వెన్నుపోటు వీరుడు చంద్రబాబు మహిళలను సైతం మోసం చేశారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి రోజా అన్నారు. నగిరి నియోజకవర్గంలో ఆమె ఆధ్వర్యంలో గురువారం వైఎస్సార్‌సీపీ "వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ బైక్ ర్యాలీ చేపట్టిన ఆమె.. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను చంద్రబాబు పూర్తిగా గాలికొదిలేశారని రోజా అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై దృష్టి పెట్టలేదని విమర్శించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పైనా ఆమె వ్యంగ్యాస్త్రాలు సంధించారు.ఒకప్పుడు ప్యాకేజీ స్టార్‌గా ఉన్న పవన్.. ఇప్పుడు క్యాబేజీ స్టార్‌గా మారిపోయారని ఆమె ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలపై స్పందించాల్సిన వ్యక్తి.. తన బాధ్యతలను విస్మరించారన్నారు. సుగాలి ప్రీతి కేసులో న్యాయం చేస్తానని గతంలో ప్రకటించిన పవన్.. ఇప్పటి వరకు బాధిత కుటుంబానికి న్యాయం చేయలేదని రోజా గుర్తుచేశారు. ఇక.. మహిళల సంక్షేమం విషయంలోనూ కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రోజా విమర్శించారు. మహిళలకు అండగా ఉంటామని చెప్పిన చంద్రబాబు సర్కార్.. చివరకు వారికే వెన్నుపోటు పొడిచిందని వ్యాఖ్యానించారు.అలాగే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనతో పోల్చుకుంటే.. ఈ రెండేళ్లలో కూటమి ప్రభుత్వం 10 శాతం పనితీరును కూడా సాధించలేకపోయిందని అన్నారామె. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా వైఎస్ జగన్ ఇచ్చిన హామీలను అమలు చేశారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం సాధారణ పరిస్థితుల్లోనూ హామీలను నెరవేర్చలేకపోతోందని రోజా మండిపడ్డారు.

# ప్రజల నమ్మకాన్ని పొందాం... నిలబెట్టుకుంటాం

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సుపరిపాలనలో భాగంగా అందిస్తున్న సేవలను సభావేదికగా చెప్పారు. ఇక రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకుంటున్న కేంద్రం.. చేయూతనందిస్తున్న ప్రధాని మోదీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. రెండేళ్ల కాలంలో డబుల్ ఇంజిన్ సర్కార్ చేసిన ప్రగతిని వివరించడంతోపాటు... రాష్ట్రంలో జరుగుతున్న కుట్రలపైనా అప్రమత్తంగా ఉండాలని సీఎం హెచ్చరించారు. ఇక ప్రజా ప్రతినిధులు పెత్తందార్లుగా కాకుండా.. ప్రజా సేవకులుగా మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రెండేళ్ల క్రితం ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది. ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్‌తో కలిసి రాష్ట్రాన్ని గెలిపిద్దాం, ప్రజాస్వామ్యాన్ని కాపాడదామని ఇచ్చిన పిలుపునకు మద్దతు పలికారు. 57 శాతం ఓట్ షేర్ తో ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు. 164 సీట్లతో ఎన్డీఏకు అధికారాన్ని అందించారు. 2024 ఫలితాలను గెలుపుగా కాదు రాష్ట్ర పునర్నిర్మాణానికి అప్పజెప్పిన బాధ్యతగా భావించాం. పాలకులుగా కాకుండా సేవకులుగా పని చేస్తున్నాం. అధికారం చేపట్టే సమయానికి అన్ని రంగాల్లో సంక్షోభం-వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. 2019లో ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన విధ్వంసం రూ.10 లక్షల కోట్ల అప్పుతో ముగిసింది. కేంద్ర పథకాలను, సాగునీటి పథకాలను నిర్వీర్యం చేశారు. ఇన్వెస్టర్లను వెంటాడి వేటాడి తరిమేశారు. యువత భవిష్యత్తును దెబ్బ తీశారు. ప్రశ్నించిన ప్రజలను వేధించారు. నన్ను అక్రమంగా జైల్లో పెట్టారు. పవన్ కల్యాణ్ ను ఇబ్బందులు పెట్టారు. మేం కుంగిపోకుండా, వెనకడుగు వేయకుండా పనిచేసి ప్రజల కోసం నిలబడ్డాం. రాష్ట్ర దుస్థితిని చూసి భయపడకుండా 7 శ్వేత పత్రాలు విడుదల చేసి ప్రజలకు వాస్తవ విషయాలు తెలియచేసాం. ప్రజలు చూపిన విజ్ఞతతో డబుల్ ఇంజన్ సర్కార్ గెలిచింది. రాష్ట్రాన్ని కాపాడేందుకు ప్రజలు విజ్ఞత చూపారు. ఓట్లేసిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాం. విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టాం. ఎన్డీఏ ప్రజా ప్రభుత్వంతోనే రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

గత ప్రభుత్వంలో ఎన్నో అవకాశాలను పోగొట్టుకున్నాం

"2019-24 మధ్య కాలంలో ఐదేళ్ల పాటు ఏపీ అవకాశాల్ని పోగొట్టుకుంది. విధ్వంసాన్ని సరి చేసేందుకు ఒక్కో అడుగూ ముందుకు వేస్తున్నాం. ప్రజల సేవకు పునరంకితం కావడానికే ఈ విజయోత్సవ సభను నిర్వహించుకుంటున్నాం. విమర్శలకు ఆధారాలతో సహా సమాధానం చెప్పే గుండె ధైర్యం ఎన్డీఏ ప్రభుత్వానికి ఉంది. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలన ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. ఇచ్చినట్టే పాలన అందిస్తున్నాం. సూపర్ సిక్స్ తో పాటు మేనిఫెస్టోలో హామీల అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని సాధించాం. ఎన్టీఆర్ భరోసా ద్వారా రూ.65 వేల కోట్ల పెన్షన్లు, తల్లికి వందనం ద్వారా చిన్నారులకు చదువు చెప్పిస్తున్నాం. స్త్రీశక్తి ద్వారా 71 కోట్ల ఉచిత ప్రయాణాలు కల్పించాం. అన్నదాత సుఖీభవ కింద కేంద్రంతో కలిసి రూ.20 వేలు ప్రతీ రైతుకూ అందించాం. 24 గంటల్లోనే ధాన్యం కొనుగోళ్ల డబ్బులు చెల్లిస్తున్నాం. గీత కార్మికులు, వడ్డెర్లు, అర్చకులు, ఇమామ్ లు, మౌజన్లు ఇలా అందరినీ గుర్తుపెట్టుకుని మరీ సంక్షేమం అందిస్తున్నాం. ఎస్సీ,ఎస్టీ, బీసీల సహా అందరికీ సబ్సిడీపై సోలార్ రూఫ్ టాప్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నాం. పీ4 ద్వారా సమాజంలో జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తున్నాం. విద్య వైద్యానికి ప్రాధాన్యం ఇస్తూ సంజీవని ప్రాజెక్టు చేపట్టాం. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మంది టీచర్ పోస్టుల భర్తీతో పాటు 5757 మంది కానిస్టేబుళ్లను కూడా నియమించాం. ఉద్యోగులకు 23 నెలల్లో రూ.21 వేల కోట్ల బకాయిలు చెల్లించాం. అప్పులు చేసే వ్యక్తికి, ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టిన వ్యక్తికి సంక్షేమం గురించి మాట్లాడే అర్హత లేదు. ఎమ్మార్వో ఆఫీసు, ఆస్పత్రి, మద్యంపై వచ్చే ఆదాయాన్ని కూడా తాకట్టుకు పెట్టారు. యావత్ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన వ్యక్తికి రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత ఉందా..? మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలు ఆట ఆడిన వ్యక్తులకు ప్రజల గురించి మాట్లాడే అర్హత లేదు. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా అన్ని జిల్లాలను, అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తున్నాం. 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. గత పాలకుల హయాంలో పెట్టుబడి దారులు రాష్ట్రం నుంచి పారిపోయారు. మళ్లీ ఏపీ బ్రాండ్ పునరుద్ధరించి పెట్టుబడుల్ని, ప్రాజెక్టుల్ని సాధిస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నాం. వివిధ పారిశ్రామిక పాలసీల ద్వారా పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని కల్పించాం... అందుకే పెట్టుబడులు వస్తున్నాయి. కేవలం 36 రోజుల్లోనే రాయలసీమలోని పుట్టపర్తికి 5వ జనరేషన్ ఫైటర్ జెట్ యుద్ధ విమాన ప్రాజెక్టుకు అనుమతులిచ్చాం. రాయలసీమ ఇక హార్టీ కల్చర్ హబ్. ఇక్కడికే స్పేస్, డ్రోన్, డిఫెన్సు పరిశ్రమలు వస్తున్నాయి. తిరుపతి జిల్లాలో రాయల్ ఎన్ ఫీల్డ్ బుల్లెట్ తయారీ పరిశ్రమ ఏర్పాటు అవుతోంది. కర్నూలు జిల్లా జొన్నగిరిలో బంగారు గని నుంచి తవ్వకాలు ప్రారంభం అవుతాయి. గత పాలకులు చేసిన విధ్వంసం నుంచి ఇప్పుడు రాష్ట్రాన్ని నిలబడుతున్నాం. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ అందించాం. ఏపీని అగ్రస్థానంలో... అందరికీ ఆదర్శంగా నిలిపేందుకు అంతా కలిసి కృషి చేయాలి."అని సీఎం చంద్రబాబు సూచించారు.

అభివృద్ధి చేస్తుంటే... అడుగడుగునా అడ్డుకుంటున్నారు

"రాయలసీమ ప్రాంతంలోని వివిధ ఖనిజాల ద్వారా వేర్వేరు పరిశ్రమలు వస్తాయి. 100 రోజుల్లోనే హంద్రీ-నీవా పూర్తి చేసి కుప్పానికి నీళ్లు తెచ్చాం. కల్యాణి డ్యామ్ కూడా పూర్తి చేసి శ్రీశైలం మల్లన్న నుంచి తిరుపతి వెంకన్న వద్దకు నీళ్లు తెస్తాం. గత పాలకులు తిరుమల ప్రసాదాన్ని కల్తీ చేసి అపవిత్రం చేశారు. కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి పట్ల అపచారం చేసి మన అందరి మనోభావాలను దెబ్బతీసేలా గొడ్డలి పార్టీ ప్రవర్తించింది. తిరుమల జోలికి బ్రిటీషర్లు కూడా వెళ్లలేదు. కానీ గొడ్డలి పార్టీ ఆ దుర్మార్గం చేసింది. ప్రజలకు న్యాయం చేయాలన్నదే జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీల లక్ష్యం. విశాఖకు, గూగుల్, కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి ఐటీ కంపెనీలు వస్తే, అమరావతికి క్వాంటం వ్యాలీ వస్తోంది. ఏపీకి పరిశ్రమలు రావాలి... మన రాష్ట్రం పురోగతి సాధించాలి. మన యువతకు ఉద్యోగాలు రావాలి. అందుకే పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను కూడా మన యువతకు కల్పిస్తున్నాం. అడ్డగోలుగా జిల్లాలను విభజించారు. దానిని సరిచేసి మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేశాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రీసర్వే ప్రక్రియ ద్వారా భూ వివాదాలకు చెక్ చెబుతున్నాం. భూ రికార్డులను ప్రక్షాళన చేసేలా కార్యక్రమం చేపడుతున్నాం.

## జగన్ పేరులో 'జీ' అంటే 'జెన్ జీ' కాదు.. గొడ్డలి.. విధ్వంసమే ఆయన ఎజెండా

విమర్శలు గుప్పించారు.ప్రతిపక్ష నేత జగన్‌కు 'సీసీడీ' (క్రెడిట్ చోరీ డిజార్డర్) అనే జబ్బు ఉందని లోకేశ్ ఎద్దేవా చేశారు. తాము కష్టపడి గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ వంటి కంపెనీలను రాష్ట్రానికి తీసుకొస్తే, వాటిని తానే తెచ్చానని ప్రెస్‌మీట్ పెట్టి ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. "ఇంకొంత కాలం సమయం ఇస్తే, ఆగస్టు 15న ప్రెస్‌మీట్ పెట్టి భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది మా తాతేనని ప్రకటించినా ఆశ్చర్యపోనక్కర్లేదు" అని లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జగన్ తెచ్చిన కంపెనీలు కేవలం ఆంధ్రా గోల్డ్, ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్ వంటి మద్యం బ్రాండ్లు మాత్రమేనని ఆరోపించారు. "జగన్ పేరులో ఉన్న 'జీ' అంటే జెన్-జీ అనుకుంటున్నారు. కానీ, ఆ జీకి అసలు అర్థం 'గొడ్డలి'. విధ్వంసమే ఆయన ఎజెండా" అని లోకేశ్ తీవ్రంగా విమర్శించారు. తమది గూగుల్ అయితే వాళ్లది గొడ్డలని, తమది ఫైటర్ జెట్స్ అయితే వాళ్లది ఫ్యాక్షన్ అని, తమది కియా అయితే వాళ్లది కిడ్నాప్ అని పోల్చారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెలకొందని లోకేశ్ అన్నారు. గతంలో మాదిరిగా దాడులు, జేసీబీలతో కూల్చివేతలు, కబ్జాలు, హత్యలు, బెదిరింపులు లేవని చెప్పారు. "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే చంద్రగిరి గడ్డపై చెప్పాను. వెంకన్నతో పెట్టుకోవద్దు, మాడి మసైపోతావని జగన్‌ను హెచ్చరించాను. ఆయన వినకుండా స్వామితోనే పెట్టుకున్నారు, ఫలితం 2024లో చూశారు" అని గుర్తుచేశారు. వై నాట్ 175 అన్నవారికి ప్రజలు 11 సీట్లు ఇచ్చారని, సిద్ధం అన్నవారికి ప్రజలు యుద్ధం ప్రకటించారని అన్నారు.చిన్నప్పుడు పదో తరగతి పేపర్ లీక్ కేసులో దొరికినప్పుడు టీచర్లు కొట్టారనే కోపంతోనే జగన్ ఉపాధ్యాయులపై కక్షగట్టారని లోకేశ్ ఆరోపించారు. ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టిన చరిత్ర జగన్‌దని విమర్శించారు. మెగా డీఎస్సీని అడ్డుకోవడానికి 226 కేసులు వేశారని, అయినా 150 రోజుల్లో 16,347 పోస్టులను భర్తీ చేశామని తెలిపారు. ఇప్పుడు డీఎస్సీపై జగన్ చేస్తున్న ఆరోపణలు తనపైనో, ప్రభుత్వంపైనో కాదని, నేరుగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను ప్రశ్నించడమేనని అన్నారు.

అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని లోకేశ్ తెలిపారు. పెన్షన్‌ను రూ.2000 నుంచి ఒకేసారి రూ.4000కు పెంచామని, అన్నా క్యాంటీన్లు పునఃప్రారంభించామని, 16,347 డీఎస్సీ పోస్టులతో పాటు 6,000 కానిస్టేబుల్ పోస్టులు, జాబ్ క్యాలెండర్ ద్వారా మరో 10,060 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చామని వివరించారు. స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం, 'దీపం-2' కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలతో జనరంజక పాలన అందిస్తున్నామన్నారు.

డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వల్లే ప్రపంచంలో భారత్‌కు గౌరవం పెరిగిందని లోకేశ్ అన్నారు. ఏపీలో ఉన్నది సాధారణ డబుల్ ఇంజన్ సర్కార్ కాదని, ఇది 'డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్' అని అభివర్ణించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్, పోలవరం, అమరావతికి నిధులు, ఫైటర్ జెట్ ప్రాజెక్టు వంటివి సాకారమయ్యాయని తెలిపారు. త్వరలోనే కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు అహంకారానికి పోకుండా, ఒకే కుటుంబంలా కలిసి పనిచేయాలని, ప్రజలకు చేసిన మంచి పనులను వివరించాలని లోకేశ్ దిశానిర్దేశం చేశారు.విషయం బయట పెట్టిన బ్లాక్ షిఫ్ ఎవరో తేల్చండి. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మూడో ప్లేస్‌కి పరిమితమవుతుంది" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు."వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రత్యర్థి బీజేపీనే. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీ చేస్తుంది. బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీ చేయడం మాకు కలిసొచ్చింది. వ్యక్తిగతంగా రేవంత్ రెడ్డికి నాకు పంచాయితీలు లేవు. విధానపరమైన నిర్ణయాలపై మాత్రమే పంచాయతీ. రేవంత్‌రెడ్డి నిర్ణయాలు కాంగ్రెస్ మరో 20 ఏళ్లు అధికారంలోకి రాకుండా చేస్తుంది. రేవంత్ నిర్ణయాలు బీఆర్ఎస్‌కు మంచిది...అధికారంలోకి రాగానే ఎయిర్ పోర్టు మెట్రో రద్దు చేశారు. మెట్రో పూర్తయి ఉంటే ట్రాఫిక్ చిక్కులు తగ్గేవి. హైడ్రాపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా పేరుతో వసూళ్లు చేస్తున్నారు. మేము నగరంలో వంద చెరువులు బాగుచేశాం.. కానీ చెప్పుకోలేదు. రెండు చెరువులు బాగు చేసి ఉదరగొడుతున్నారు. కేసీఆర్ బస్సు యాత్ర ఉంటుంది సమయం కేసీఆర్ డిసైడ్ చేస్తారు. ఇప్పటికే 60 నియోజకవర్గాల్లో సర్ సభ్యత్వ నమోదుపై సమావేశాలు నిర్వహించాము. మిగతా 59 నియోజక వర్గాల్లో సమావేశాలు నిర్వహిస్తాం" అని పేర్కొన్నారు.

## 'సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా ప్రజల్ని దగా చేశారు.

మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా చంద్రబాబు పాలనలో దోపిడీ, హింస కొనసాగుతోంది. చంద్రబాబుకు రాజకీయంగా ఇదే లాస్ట్ టర్మ్. చంద్రబాబు పాలన అవినీతిలో కొత్త రికార్డులు సృష్టిస్తోందన్నారు.'సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా ప్రజల్ని దగా చేశారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన రోజు నుంచే మోసాలు మొదలయ్యాయి. ఎన్టీఆర్‌ను గద్దెదించి చంద్రబాబు సీఎం పీఠమెక్కారు. వైఎస్సార్ ఆదర్శవంతమైన పాలన అందించారు. వైఎస్ జగన్ ఆచరణలో మంచి పాలన తీసుకొచ్చారు. చంద్రబాబు పాలనలో మార్పు వస్తుందని ఆశించాం.. కానీ అది జరగలేదు.సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను చంద్రబాబు దగా చేశారు. చంద్రబాబు జీవితమంతా ప్రజలను వంచించడమే. రాష్ట్రంలో ప్రతి వర్గాన్ని చంద్రబాబు మోసం చేశారు. చంద్రబాబు పాలనలో ప్రజలంతా విసిగిపోయి.. వైఎస్ జగన్ వైపు చూస్తున్నారు. ప్రజల గొంతుక వినిపించేలా ఇవాళ నిరసనలు బ్రహ్మాండంగా జరిగాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలంతా రోడ్డు మీదకు వస్తున్నారు. కూటమి సర్కార్ నిరసనలను అడ్డుకునే ప్రయత్నం చేసింది. పోలీసులతో నిరసనలను అణచివేయాలని చూశారు. పోలీసుల ఆంక్షలను దాటుకుని ప్రజలు నిరసనలను విజయవంతం చేశారు" అని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఇందిరా భవన్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేసింది. సమావేశంలో రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వాద్రా, కేసీ వేణుగోపాల్ జైరాం రమేశ్, భూపేశ్ బఘేల్‌లతోపాటు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల పార్టీ ఇన్‌చార్జులు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఈ భేటీకి సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. 'నీట్, సీబీఎస్ఈ వంటి పరీక్షల పత్రాల లీకేజీలను అరికట్టేందుకు రెండేళ్ల క్రితమే చట్టం చేసిన కేంద్రం పకడ్బందీగా అమలు చేయలేకపోయింది. ఫలితంగానే లీకయ్యాయి. అదేవిధంగా, ఈ నెల 22న అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశముందంటూ వార్తలు వస్తున్నాయి. ఈ ఒప్పందం ప్రభావం ఉత్తరాది రాష్ట్రాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇలాంటి అంశాలన్నిటినీ రాహుల్ గాంధీ ప్రత్యేకంగా ప్రస్తావించారు'అని జైరాం రమేశ్ చెప్పారు. 'ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్న డబుల్ ఇంజన్. ఇందులో ఒక ఇంజన్ ఓట్ చోరీ కాగా, మరోటి సీట్ చోరీ'అని ఆయన పేర్కొన్నారు. సమావేశం అనంతరం ఖర్గే మీడియాతో మాట్లాడారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, పరీక్షల కుంభకోణాలు, సామాజిక అసమానతలు వంటి తీవ్ర సమస్యలను దేశం నేడు ఎదుర్కొంటోందని ఆయన చెప్పారు. దశాబ్దాలుగా నిర్మించుకుంటూ వచ్చిన వ్యవస్థలను మోదీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా బలహీన పర్చిందని ఆరోపించారు.

## ప్రజల తీర్పే చరిత్రను మార్చింది.. ఏపీ పునర్నిర్మాణానికి కూటమి కట్టుబడి ఉంది

ప్రజలు కూటమిపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తిరుపతి సమీపంలోని దామినేడులో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం.. అభివృద్ధి, సంక్షేమం' బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చారిత్రక విజయానికి కారణమైన ప్రజలకు, కూటమి శ్రేణులకు పవన్ కృతజ్ఞతలు తెలిపారు."రెండేళ్ల క్రితం ప్రజలు మాకు కేవలం అధికారాన్ని ఇవ్వలేదు.. ఒక పెద్ద బాధ్యతను అప్పగించారు. అహంకారం, విధ్వంసక రాజకీయాలపై ప్రజాస్వామ్యం సాధించిన విజయమే 2024 ఎన్నికల ఫలితం. రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం కూటమి ఏర్పడింది. అధికారాన్ని పంచుకోవడం కోసం కాదు.. బాధ్యతను పంచుకోవడం కోసం ఈ కూటమి ముందుకొచ్చింది" అని పవన్ అన్నారు. జనసేన కేవలం 21 స్థానాల్లో పోటీ చేసినప్పటికీ, ప్రజల ఆశీర్వాదంతో అన్ని స్థానాల్లో విజయం సాధించడం తమపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పవన్ స్పష్టం చేశారు. గ్రామీణాభివృద్ధికి కీలకమైన పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే ఎన్డీయే ప్రభుత్వ సమష్టి కృషి వల్ల విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను అడ్డుకోగలిగామని తెలిపారు. దేశంలో అత్యధిక కాలం నిరంతరాయంగా ఎన్నికైన ప్రధానమంత్రిగా కొనసాగుతున్న నరేంద్ర మోదీకి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.ఇటీవల జరిగిన విశాఖ స్టీల్ ప్రమాదంలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదకరమని పవన్ పేర్కొన్నారు. ఆ దుర్ఘటన కారణంగానే ఈ నెల 9న జరగాల్సిన కార్యక్రమాన్ని వాయిదా వేసి ఇప్పుడు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. తమిళనాడు, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అధికారం కోల్పోయాయని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి.. జూబ్లీహిల్స్ ప్యాలెస్ చాలదని వంద కోట్ల రూపాయిలతో ఇంకో ప్యాలస్ నిర్మించారని ఆరోపించారు.సీఎం రేవంత్ రెడ్డి ఇంటి సమీపంలో దిగడానికి హెలికాప్టర్ చాలదని ఐదు కోట్ల రూపాయిలతో ఎయిర్ బస్ తెచ్చుకుంటున్నారని మండిపడ్డారు. ఫుట్ బాల్ సోకుల కోసం మెస్సీకి రూ.100 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు.

## ఆ విషయంలో తగ్గేదేలే.. నీతి ఆయోగ్ భేటీలో సీఎం విజయ్

సమావేశంలో తమిళనాడు సీఎం విజయ్ కీలక డిమాండ్లు లేవనెత్తారు. వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పరీక్షను తీవ్రంగా వ్యతిరేకించిన విజయ్.. 12వ తరగతి మార్కుల ఆధారంగానే వైద్య సీట్లను భర్తీ చేసేందుకు అనుమతించాలని కోరారు. దీంతో పాటు కోయంబత్తూరులో ఎయిమ్స్ ఆసుపత్రి ఏర్పాటు, పెండింగ్‌లో ఉన్న రూ.3,284 కోట్ల విద్యా నిధుల విడుదల, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ఆమోదం, శ్రీలంక, పాకిస్తాన్‌లలో బందీలుగా ఉన్న తమిళ మత్స్యకారుల విడుదల కోసం కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జాతీయ స్థాయిలో నిర్వహించే నీట్ పరీక్ష వల్ల గ్రామీణ, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని సీఎం విజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కొత్త ప్రాజెక్టుల ఏర్పాటును కోరుతూ.. కోయంబత్తూరులో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఏర్పాటుకు అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని సీఎం విజయ్ కేంద్రానికి హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా వైద్య విద్యను, అత్యాధునిక ప్రపంచ స్థాయి వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయవచ్చని ఆయన వివరించారు.పాక్ జలసంధి ప్రాంతంలో భారతీయ మత్స్యకారుల సాంప్రదాయ చేపల వేట హక్కులను రక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజయ్ కోరారు. ప్రస్తుతం శ్రీలంక, పాకిస్తాన్ దేశాల జైళ్లలో మగ్గుతున్న తమిళనాడు మత్స్యకారులను, వారి బోట్లను విడిపించేందుకు అత్యవసర దౌత్యపరమైన చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కేంద్ర రోడ్డు రవాణా, రైల్వే మంత్రిత్వ శాఖలు కింది ప్రాజెక్టులకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారుసమగ్ర శిక్షా అభియాన్ కింద రాష్ట్రానికి రావాల్సిన రూ.3,284 కోట్ల పెండింగ్ నిధులను ముందస్తు షరతులు లేకుండా విడుదల చేయాలన్నారు. అలాగే, ఆధునిక భారతదేశ లౌకిక విలువల చాటిచెప్పే ప్రాచీన తమిళ గ్రంథం 'తిరుక్కురళ్' (ప్తఖతీబఎఎబతీఖశ్రీ)ను జాతీయ సాహిత్యంగా ప్రకటించాలని కౌన్సిల్ ముందు ప్రతిపాదించారు.అతి స్పందన ఎందుకని షర్మిల ప్రశ్నించారు. తాము ప్రజా సమస్యలపై, ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీస్తుంటే, సమాధానం చెప్పలేక అర్థం పర్థం లేని అంశాలను తెరపైకి తెచ్చి బీజేపీ తన సంస్కారాన్ని బయటపెట్టుకుంటోందని విమర్శించారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే, కాంగ్రెస్ పార్టీ లేవనెత్తిన 12 వైఫల్యాలపై చర్చకు రావాలని, పుండు మీద కారం చల్లే చేష్టలు మానుకోవాలని హితవు పలికారు.కేంద్ర ప్రభుత్వ పాలనపై షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు. "రైళ్లు, రహదారులు అని గొప్పలు చెప్పడం కాదు, నిత్యావసరాల ధరలు 300 శాతం ఎందుకు పెరిగాయో చెప్పాలి. అతిపెద్ద స్టార్టప్ దేశమని చెప్పుకోవడం కాదు, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేకపోయారో సమాధానం చెప్పాలి. డీబీటీల గురించి కాదు, దేశవ్యాప్తంగా 28 సార్లు జరిగిన పేపర్ లీకుల గురించి మాట్లాడాలి. మహిళా సాధికారిత అని సమర్థించుకోవడం కాదు, ఏటా జరుగుతున్న 5 లక్షల అఘాయిత్యాలపై జవాబివ్వాలి" అని ఆమె నిలదీశారు .అంతేకాకుండా, దేశ ఆర్థిక పరిస్థితిపైనా షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. "తెచ్చిన లక్షల కోట్ల అప్పులు ఎక్కడ ఖర్చు చేశారో శ్వేతపత్రం ఇవ్వాలి.

# ఆడవాళ్లకే ఎక్కువగా చలి తీవ్రత



చలి తీవ్రత ఏమాత్రం తగ్గడంలేదు. ఉదయం తొమ్మిది దాటుతున్నా.. గజగజా వణకడం మాత్రం తప్పడంలేదు. అయితే, చలిలో ఆడవాళ్లే ఎక్కువగా వణుకుతుండటం ఎప్పుడైనా గమనించారా? 'అది నిజమే!' అని వైద్య నిపుణులు అంటున్నారు. ఎందుకంటే.. పురుషులతో పోలిస్తే, మహిళలే ఎక్కువగా చలి బారినపడతారట. ఇందుకు కారణాలు అనేకం. అందులో మొదటిది.. మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత. నెలసరి కారణంగా శరీరంలో.. ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్లలో హెచ్చుతగ్గులు ఏర్పడతాయి. ఇవి, శరీర ఉష్ణోగ్రతను ప్రభావితం చేస్తాయి. అంతేకాకుండా, మహిళల్లో జీవక్రియ రేటు తక్కువగా ఉండటం కూడా మరో కారణం. దీనివల్ల శరీరంలో తక్కువ వేడి ఉత్పత్తి అవుతుంది. ఉష్ణోగ్రత తగ్గడం వల్ల వారికి మరింత చలిగా అనిపిస్తుంది. మహిళల శరీరంలో ఎక్కువ మొత్తంలో పేరుకుపోయే కొవ్వు.. అంతర్గత వేడిని ప్రసరింపజేసే రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. ఫలితంగా, మహిళలు మరింత చలిని అనుభవిస్తారని నిపుణులు చెబుతున్నారు.

## ఇలాంటి ఆహారాలు మీ కిడ్నీలను దెబ్బతీస్తాయి.. వెంటనే వాటికి గుడ్ బై చెప్పండి



కిడ్నీ మన శరీరానికి అవసరమైన అవయవాలలో ఒకటి. ఇది శరీరంలో అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. ఆరోగ్యకరమైన మూత్రపిండాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. శరీరంలోని ఈ ముఖ్యమైన భాగాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. అయినప్పటికీ, వేగంగా మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల పట్ల అజాగ్రత్తగా ఉండటం వల్ల కిడ్నీ వ్యాధి వచ్చే ప్రమాదం ఉంది. అటువంటి పరిస్థితిలో మీరు మీ మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే ఈ 5 ఆహారాలకు దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాంటి అనారోగ్యకర ఆహారాల గురించి తెలుసుకుందాం. మీరు కిడ్నీ సంబంధిత వ్యాధికి గురైనట్లయితే పాల ఉత్పత్తులకు అంటే చీజ్, క్రీమ్, వెన్న వంటి పూర్తి కొవ్వు పదార్థాలకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. దీంతో కిడ్నీ, గుండె సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. అలాగే, మీరు టమోటాలను ఎక్కువ పరిమాణంలో తీసుకుంటే, అది మూత్రపిండాలకు హానికరం. మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉండటానికి, టమాటాలకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. ప్యాక్డ్ ఫుడ్స్ అన్ని విధాలుగా ఆరోగ్యానికి హానికరం. ఇలాంటి ఆహారాన్ని తాజాగా ఉంచడానికి, అధిక సోడియం ఉపయోగిస్తారు. ఇది రక్తపోటును పెంచుతుంది. మూత్రపిండాలను కూడా ప్రభావితం చేస్తుంది. అలాగే, నారింజ కూడా. ఇందులో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది మూత్రపిండాలకు హానికరం. మీరు మీ ఆహారంలో నారింజను కూడా చేర్చుకుంటే, ఈరోజే దానికి వీడ్కోలు చెప్పండి. మూత్రపిండాల వ్యాధి ఉన్నవారికి రెడ్ మీట్ చాలా హానికరం. దీన్ని తీసుకోవడం వల్ల కిడ్నీకి ఎక్కువ నష్టం వాటిల్లుతుంది.

## బెండకాయలను తింటే ఇన్ని లాభాలు కలుగుతాయా.. తెలిస్తే షాకవుతారు



బెండకాయలు.. వీటినే ఇంగ్లిష్‌లో ఓక్రా అని, లేడీస్ ఫింగర్ అని కూడా పిలుస్తారు. బెండకాయలను మొదటగా ఆఫ్రికాలో పండించారు. అక్కడి నుంచి ఇవి ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలకు వ్యాపించాయి. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది బెండకాయలను ఎంతో ఇష్టంగా తింటుంటారు. వీటితో అనేక రకాల వంటకాలను చేస్తుంటారు. బెండకాయలను లేతగా ఉన్నప్పుడే తినాల్సి ఉంటుంది. ముదిరితే రుచి అంత బాగోవు. ఇక బెండకాయలతో మనం వేపుడు, పులుసు వంటివి చేస్తుంటాం. చాలా మంది వీటిని చారు వంటి వాటిలోనూ వేస్తుంటారు. దీంతో ఇవి చక్కని రుచిని కలిగి ఉంటాయి. అయితే బెండకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వీటిల్లో విటమిన్లు ఎ, సి సమృద్ధిగా ఉంటాయి. అలాగే పొటాషియం, మెగ్నిషియం కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి.

### హార్ట్ ఎటాక్ రాదు..

బెండకాయల్లో విటమిన్లు ఎ, సిలతోపాటు మెగ్నిషియం, పొటాషియం, క్యాల్షియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనల్ని అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ కాయలను తరచూ తినడం వల్ల వీటిల్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. బెండకాయలను తరచూ తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణాశయం, పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. బెండకాయలను తినడం వల్ల మన శరీరం ఆహారాల్లో ఉండే కొవ్వును శోషించుకోదు. దీంతో శరీరంలో కొలెస్ట్రాల్ చేరకుండా అడ్డుకోవచ్చు. ఫలితంగా రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

### అధిక బరువు తగ్గుతారు..

బెండకాయల్లో పాలిఫినాల్స్ అనే సమ్మేళనాలు సమృద్ధిగా ఉంటాయి. అలాగే వీటిల్లో ఫైబర్ కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. మధుమేహం ఉన్నవారికి బెండకాయలు ఒక వరం అనే చెప్పవచ్చు. వీటితో డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. బెండకాయలను తినడం వల్ల విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో రోగాలు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. అధిక బరువు ఉన్నవారు బెండకాయలను తరచూ తింటుంటే బరువును తగ్గించుకోవచ్చు. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా చేయడంలో బెండకాయలు ఎంతో ఉపయోగపడతాయి. దీంతో అధిక బరువును తగ్గించుకోవచ్చు.

### కంటి చూపు మెరుగు పడుతుంది..

బెండకాయల్లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. తరచూ బెండకాయలను తినడం వల్ల కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. వయస్సు మీద పడడం వల్ల వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. వీటిని తింటుంటే శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గించుకోవచ్చు. బెండకాయల్లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. ఈ కాయల్లో క్యాల్షియం, విటమిన్ సి, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇలా బెండకాయలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# దేవనకొండలో ఉచిత ఎగ్‌కార్ట్ యూనిట్ల పంపిణీ



- మహిళల స్వయం ఉపాధికి ప్రోత్సాహం
- ఒక్కో యూనిట్ విలువ రూ.50 వేలుగా వెల్లడి


**దేవనకొండ, జూన్ 11 (స్ఫూర్తి పత్రిక):** మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా దేవనకొండ మండల కేంద్రంలో ఎంపికైన డ్వాక్రా మహిళలకు ఉచిత ఎగ్‌కార్ట్ యూనిట్లను పంపిణీ చేశారు. ఒక్కో యూనిట్ విలువ సుమారు రూ.50 వేలుగా ఉండగా, లబ్ధిదారులకు అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం మాధవ లక్ష్మమ్మతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల వీరేష్, రాజసాహెబ్, కాకర్ల శాంతి కుమార్ పాల్గొని మహిళలకు ఎగ్‌కార్ట్ యూనిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం వివిధ స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తోందన్నారు. ఎగ్‌కార్ట్ యూనిట్ల ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందడమే కాకుండా కుటుంబ ఆదాయాన్ని కూడా పెంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు చిన్న వ్యాపారాల ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు ఇటువంటి పథకాలు దోహదపడతాయని పేర్కొన్నారు. మహిళల అభివృద్ధే కుటుంబ అభివృద్ధికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి పునాది అని తెలిపారు. స్వయం ఉపాధి రంగంలో మరింత మంది మహిళలు ముందుకు రావాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లభిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాల బండ్లయ్య, మస్తాన్, రమేష్, మురళి, సుభాన్, రాముడు, బంగి రంగన్న, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి, సామాజిక సంక్షేమ అంశాలపై చర్చ

- డాక్టర్ గురురాజును కలిసిన కప్పట్రాళ్ల బొజ్జమ్మ.
- విజయవాడలో మర్యాదపూర్వక భేటీ.
- పలు ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చ.
- వాల్మీకి వర్గాల సంక్షేమంపై ప్రత్యేకంగా చర్చించినట్లు వెల్లడి.
- సమావేశంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు.

**విజయవాడ, జూన్ 12 (స్ఫూర్తి పత్రిక):** రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ లికప్పట్రాళ్ల బొజ్జమ్మశుక్రవారం విజయవాడలో లిలిడాక్టర్ గురురాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవనకొండ మాజీ ఎంపీపీ లిలిరామచంద్రనాయుడులి కూడా పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సేవలు తదితర అంశాలపై చర్చ జరిగినట్లు తెలిసింది. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా కప్పట్రాళ్ల బొజ్జమ్మ మాట్లాడుతూ, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా వాల్మీకి వర్గాల విద్యా, ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డాక్టర్ గురురాజు సేవలను అభినందించిన ఆమె, ఆయన చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. భేటీ అనంతరం డాక్టర్ గురురాజుకు శుభాకాంక్షలు తెలియజేసిన కప్పట్రాళ్ల బొజ్జమ్మ, రామచంద్రనాయుడు ఆయనతో కొంతసేపు వివిధ అంశాలపై చర్చించారు.






# పౌరసత్వం కోసం ప్రసవాలు

పుట్టిన దేశాన్ని వీడి అమెరికాలోనే శాశ్వత నివాసం ఏర్పర్చుకున్న వాళ్లు కోకొల్లలు. పౌరసత్వం కోసం శతవిధాలా ప్రయత్నించేవాళ్లు తండోపతండాలు. అది వాళ్ల హక్కు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే అమెరికా పౌరసత్వం అనివార్యమని భావించే తల్లిదండ్రులున్నారు. ఆ మోజు ఎంతటి విపరీత ధోరణికి దారితీస్తున్నదంటే భావితరాల భవితవ్యాన్ని కూడా అంధకారంలో పడేసేందుకూ అమెరికాలోని భారతీయ పౌరులు వెనుకాడటం లేదు. అమెరికా కొత్త అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో పుట్టే పిల్లలకు ఆ దేశ పౌరసత్వం వస్తుంది. దీన్ని యూఎస్ బర్త్ రైట్ సిటిజన్‌షిప్ అంటారు. అమెరికాకు వలసవెళ్లిన వారికి అక్కడ పిల్లలు పుడితే వారికి జన్మతః పౌరసత్వం వస్తుంది. 1868లో అమెరికా 14వ సవరణ ద్వారా ఈ హక్కును ఆ దేశ రాజ్యాంగంలో చేర్చారు. ఇప్పుడు ఆ హక్కును రద్దు చేస్తూ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేశారు.

# రోజూ ఈ గింజలు తింటే కొవ్వు ఐస్‌లా కరిగిపోతుంది తెలుసా..?



ఈ మధ్య కాలంలో చాలామంది హై కొలెస్ట్రాల్ సమస్యను ఎదుర్కొంటున్నారు. రక్తంలో కొవ్వు సమస్యతో బాధపడుతున్నారు. మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్లే ఇందుకు కారణమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అధిక కొలెస్ట్రాల్ కారణంగా గుండె జబ్బుల బారినపడే ప్రమాదం ఉంది. కొలెస్టరాల్ తగ్గడానికి కొన్ని రకాల గింజలు మేలు చేస్తాయి. వాటిలో ఫైబర్‌తోపాటు మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. ఆ గింజలను ఆహారంగా తీసుకోవడంవల్ల కొవ్వు సమస్య నుంచి ఈజీగా బయటపడొచ్చు. మరి ఆ గింజలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.. అవిసె గింజలు గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటినే లీన్ సీడ్స్ అని కూడా అంటారు. ఈ గింజల్లో ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి తోడ్పడుతాయి. కొలెస్ట్రాల్ సమస్యను తగ్గించడంలో చియా విత్తనాలు కూడా దోహదపడతాయి. వీటిలో కూడా ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి దోహదపడతాయి. అదేవిధంగా జనపనార విత్తనాలను తీసుకోవడంవల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ప్రోటీన్‌తోపాటు గామా లినోలెనిక్ యాసిడ్ ఉంటుంది. కొలెస్టరాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి చక్కగా పనిచేస్తాయి. గుమ్మడి గింజలు కూడా కొవ్వును తగ్గించడంలో బాగా పనిచేస్తాయి. ఈ గింజల్లో ఒమెగా-6 ఫ్యాటీ యాసిడ్స్, మోనో శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. నువ్వులకు కూడా కొవ్వును తగ్గించే గుణం ఉంది. వీటిలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. కడుపులో మంటను తగ్గించడంలో, కొవ్వును కరిగించడంలో ఇవి సాయపడతాయి. రక్తంలో కొవ్వు సమస్యతో బాధపడేవారు పొద్దుతిరుగుడు గింజలను తీసుకోవడంవల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో విటమిన్ 'ఇ' తోపాటు మోనో శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇవి సాయపడుతాయి. నల్ల నువ్వులను తీసుకోవడం వల్ల కూడా చెడు కొవ్వు తగ్గుతుంది. వీటితో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు క్యాన్సర్ ముప్పు కూడా తగ్గుతుంది.



## జామ ఆకులు మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు ఈ విషయాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు

జామ పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్న విషయం అందరికీ తెలిసిందే. జామకాయలను కూడా చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఇవి మనకు ఏడాది పొడవునా దాదాపుగా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. జామ పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. జామ పండ్లలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. రోగాలు రాకుండా చూస్తుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. ఈ పండ్లలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం ఉండవు. ఇలా జామ పండ్లతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. అయితే కేవలం పండ్లే కాదు.. ఆకులు కూడా మనకు కలిగే అనేక వ్యాధులను తగ్గించడంలో ఎంతగానో పనిచేస్తాయి.

### నోటి సమస్యలకు..

జామ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు దాగి ఉన్నాయి. ఇవి మనకు కలిగే వ్యాధులను నయం చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. జామ ఆకుల్లో అధిక మొత్తంలో ట్యానిన్స్, ఆక్సలేట్స్ ఉంటాయి. అందువల్ల నోటిపూత, నోటిలో పుండ్లు, చిగుళ్ల వాపు, గొంతు నొప్పి వంటి నోటి సమస్యలతో బాధపడేవారు లేత జామ ఆకులను నమిలితే ప్రయోజనం ఉంటుంది. లేదా జామ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను నోట్లో పోసుకుని పుక్కిలించాలి. దీంతో సమస్యలు తగ్గుతాయి. అలాగే జామ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుంటే శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది.

### వెన్ను నొప్పికి..

ప్రస్తుత తరుణంలో చాలా మంది వెన్ను నొప్పి సమస్యతో బాధపడుతున్నారు. నిత్యం కంప్యూటర్ల ఎదుట కూర్చుని పనిచేసే ఉద్యోగాలు చేస్తున్నారు. దీంతో వెన్ను నొప్పి వస్తోంది. అయితే ఈ సమస్య ఉన్నవారు జామ ఆకుల నీళ్లను రోజూ తాగుతుండాలి. ఈ ఆకుల్లో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే జామ ఆకుల నీళ్లను రోజూ సేవిస్తుంటే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. జామ ఆకుల్లో క్యాన్సర్ కణాలను నాశనం చేసే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలు రక్షించబడతాయి. క్యాన్సర్లు రాకుండా ఉంటాయి.

### నిద్రలేమి సమస్యకు..

రాత్రి పూట జామ ఆకులతో తయారు చేసిన నీళ్లను భోజనం చేసిన అనంతరం తాగితే మైండ్ రిలాక్స్ అవుతుంది. ఒత్తిడి, ఆందోళన నుంచి బయట పడవచ్చు. దీంతో మనస్సు ప్రశాంతంగా మారి చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. జామ ఆకుల నీళ్లను రోజూ తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. పొట్టలో గ్యాస్ ఉత్పత్తి కాదు. మలబద్దకం నుంచి ఉపశమనం పొందవచ్చు. జామ ఆకుల నీళ్లను తాగితే శరీరంలోని అన్ని అవయవాలకు రక్త సరఫరా మెరుగు పడుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. ఇలా జామ ఆకులతో అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## తెలంగాణ ఉద్యమకారుడు సాయిచంద్
# అంత్యక్రియలపై కాంగ్రెస్ విమర్శలు

**గుండెపోటుతో మరణించిన సాయిచంద్**

**నిన్న వనస్థలిపురం సాహెబ్ నగర్ శ్మశానవాటికలో అంత్యక్రియలు**

**అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరపలేదన్న కాంగ్రెస్**

**గతంలో సాయన్న అంత్యక్రియల్లోనూ అధికారిక లాంఛనాలు లేవని ఆరోపణ**



తెలంగాణ ఉద్యమ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ తీవ్ర గుండెపోటుతో హఠాన్మరణం చెందడం తెలిసిందే. సాయిచంద్ అంత్యక్రియలు నిన్న హైదరాబాద్ శివారు వనస్థలిపురంలోని సాహెబ్ నగర్ శ్మశానవాటికలో జరిగాయి. అయితే, సాయిచంద్ అంత్యక్రియలపై వివాదం ఏర్పడింది. ఉద్యమ కారుడు సాయిచంద్ అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో నిర్వహించలేదంటూ కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎమ్మెల్యే సాయన్న మృతి సమయంలోనూ ఆయనకు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరపలేదని ఆరోపించారు. ప్రభుత్వ చర్యలు దళితులను అవమానించడమేనని విమర్శించారు. ఏపీ ప్రముఖులకు, నిజాం వారసులకు ఇచ్చిన గౌరవం దళిత నేతలకు కేసీఆర్ ఇవ్వడంలేదని పేర్కొన్నారు.

## ఇకనైనా మనం మారకపోతే
# జీవితాలు మారవని వైసీపీ నేతలు గుర్తిస్తున్నారు

**జగన్ ముందు బకాసురుడు కూడా తక్కువేనన్న చంద్రబాబు**

**చరిత్రలో ఉన్న రాక్షసులందరినీ మించిన రాక్షసుడు జగన్ అని వ్యాఖ్యలు**

**మార్పు దిశగా వైసీపీ నేతలు టీడీపీ వైపు మొగ్గు చూపుతున్నారని వెల్లడి**




టీడీపీ అధినేత చంద్రబాబు సీఎం జగన్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. జగన్ ముందు బకాసురుడు కూడా తక్కువేనని వ్యాఖ్యానించారు. చరిత్రలో ఉన్న రాక్షసులందరినీ మించిన రాక్షసుడు జగన్ అని అభివర్ణించారు. ఇప్పుడైనా మనం మారక పోతే మన జీవితాలు మారవని వైసీపీ నేతలు గుర్తిస్తున్నారని, అందుకే వారు టీడీపీ వైపు మొగ్గు చూపుతున్నారని చంద్రబాబు వివరించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓడితే రాష్ట్రం గెలిచినట్టు భావించాలని, రాష్ట్రం గెలుపు కోసం ప్రతి ఒక్కరూ గ్రామగ్రామానా కష్టపడాలని పిలుపునిచ్చారు. వైసీపీ అరాచక పాలనలో, విశాఖలో ఇప్పుడు అడుగుపెట్టాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందని చంద్రబాబు పేర్కొన్నారు.ప్రారంభానికి ముందే పోలవరాన్ని సుడిగుండంలోకి నెట్టారని, గత టీడీపీ ప్రభుత్వ ఐదేళ్ల కష్టాన్ని బూడిదలో పోసిన పన్నీరు చేశారని విమర్శించారు.

## ఏపీకి మరో తీపి కబురు చెప్పిన
# కేంద్రం 19 రాష్ట్రాలకు నిధులు




న్యూఢిల్లీ: నైరుతి రుతుపవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా విస్తానంగా వర్షాలు కురుస్తోన్నాయి. ప్రత్యేకించి- మహారాష్ట్ర, గుజరాత్, అస్సాం, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌లల్లో అసాధారణ వర్షపాతం నమోదవుతోంది.ఆయా రాష్ట్రాలను అతి భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఏకధాటిగా కురుస్తోన్న వర్షాల దెబ్బకు జనజీవనం అస్తవ్యస్తమైంది.మహారాష్ట్రలో ముంబై వర్షాల ధాటికి అల్లకల్లోలంగా మారింది. పొరుగునే ఉన్న థానె సహా మరో ఎనిమిది జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. వర్షాల తీవ్రత మరో రెండు రోజుల పాటు ఉంటుందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. ముంబై, థానె, రత్నగిరి, పాల్ఘర్, రాయగఢ్..వంటి జిల్లాల్లో ఇప్పటికే అతి భారీ వర్షాలు నమోదయ్యాయి.వర్షాల నేపథ్యంలో- ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అప్రమత్తం అయ్యాయి. ప్రకృతి వైపరీత్యాల నిర్వహణ కింద తక్షణ చర్యలను తీసుకుంటోన్నాయి. లోతట్టు ప్రాంతాలవాసులను సురక్షిత ప్రదేశాలకు తరలించడం, వారికోసం సహాయ, పునరావాస శిబిరాలను ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాల కోసం భారీగా నిధులను వ్యయం చేస్తోన్నాయి.ఈ పరిస్థితుల మధ్య- కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు తీపి కబురు ఇచ్చింది. స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ కింద వేల కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఈ మేరకు జాతీయ విపత్తు నిర్వహణ విభాగాన్ని పర్యవేక్షిస్తోన్న కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దీనికి సంబంధించిన ప్రతిపాదనలను ఆమోదం తెలిపింది. రాష్ట్ర విపత్తు నిర్వహణ కింద తక్షణ చర్యలను చేపట్టడానికి అవసరమైన నిధులను మంజూరు చేసింది.వర్షాకాలంలో చేపట్టాల్సిన విపత్తు నిర్వహణ చర్యల కోసం 19 రాష్ట్రాలకు 6,194.40 కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఇందులో 4,984.50 కోట్ల రూపాయలను 15 రాష్ట్రాలకు విడుదల చేసింది. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, బిహార్, గోవా, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, కేరళ, మహారాష్ట్ర, మణిపూర్, మేఘాలయ, ఒడిశా, పంజాబ్, తమిళనాడు, త్రిపుర ఉన్నాయి.2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు ప్రకృతి వైపరీత్యాల నిర్వహణ కోసం ఖర్చే చేయాల్సి ఉంటుంది. ఇక తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మేఘాలయ, ఉత్తర ప్రదేశ్‌లకు 1,209.60 కోట్ల రూపాయల చొప్పున విడుదల అయ్యాయి. ఈ మొత్తం 2022-2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించినది.

## కంటైనర్ డ్రైవర్ కు కోపం వచ్చింది.
# 48 మందిని చంపేశాడు, వానతో !



కెన్యా: పశ్చిమ కెన్యాలోని లోండియాని ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది, ఈ ఘోర ప్రమాదంలో 48 మంది మరణించారు. ఓడకు సంబంధించిన వస్తువులను తీసుకెళ్తున్న కంటైనర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడపడంతో ఆ వాహనం నియంత్రణ కోల్పోయి హైవే మీద పలు వాహనాలను ఢీకొట్టింది.అనంతరం పాదచారులపై పడడంతో 48 మంది మృతి చెందగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు.ఆర్ టీసీ బస్సులను షేక్ చేస్తున్న లేడీస్, కోట్ల మంది ఫ్రీ...ఫ్రీ....ఫ్రీ !నైరోబీకి వాయువ్యంగా 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న లోండియానిలోని రిఫ్ట్ వ్యాలీ పట్టణానికి సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో 48 మంది అక్కడికక్కడే మృతి చెందగా, ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారి సంఖ్య ఇంకా తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.కెరిఖో వైపు వెళ్తున్న ట్రక్కు అదుపు తప్పి ఎనిమిది వాహనాలు, పలు మోటారు సైకిళ్లను, రోడ్డుపక్కన ఉన్న వ్యక్తులు, వ్యాపారులతో పాటు వ్యాపారం చెయ్యడానికి వచ్చిన సామాన్య ప్రజలను ఢీకొట్టడంతో మరో 30 మంది తీవ్రంగా గాయపడి వివిధ ఆసుపత్రులకు తరలించారు. ట్రక్కు పలు వాహనాలను ఢీకొట్టడంతో పాదచారులు, మార్కెట్ వ్యాపారులపైకి దూసుకెళ్లింది.ఇద్దరు బాయ్ ఫ్రెండ్స్ టార్చర్, అనంతపురం లేడీ టెక్కీ చేసిన పనితో !రాత్రి రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించగా, భారీ వర్షం ఆపరేషన్‌కు ఆటంకం కలిగించింది. మరికొందరు ధ్వంసమైన వాహనాల్లో చిక్కుకున్నారని కెన్యా రెడ్‌క్రాస్ సొసైటీ తెలిపింది.లొండియానీలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై కెన్యా అధ్యక్షుడు విలియం రూటో ట్వీట్టర్ లో తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు దేశం సంతాపం తెలియజేస్తోందని ట్వీట్ చేశారు.

# స్మిత్ క్యాచ్‌పై థర్డ్ అంపైర్ నిర్ణయం పట్ల విమర్శలు

**డబ్ల్యుటీసీ ఫైనల్‌లో గిల్ క్యాచ్**

**విషయంలో గ్రీన్‌పై విమర్శలు**

**యాషెస్ తొలి టెస్ట్‌లోను క్యాచ్ వివాదం**

**ఇప్పుడు జోరూట్ కొట్టిన బంతిని స్మిత్**

**క్యాచ్ పట్టడంపై విమర్శలు**



ఇంగ్లండ్ - ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న యాషెస్ సిరీస్ లో థర్డ్ అంపైర్‌పై సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి. డబ్ల్యుటీసీ ఫైనల్ లో గిల్ క్యాచ్ విషయంలో కామెరూన్ గ్రీన్‌పై విమర్శలు వచ్చాయి. ఆ తర్వాత యాషెస్ తొలి టెస్ట్ లో గ్రీన్ పట్టిన క్యాచ్ వివాదాస్పదం అయింది. అప్పుడు బ్యాటర్ డంకెట్ ఇచ్చిన క్యాచ్ ను థర్డ్ స్లిప్ లోని గ్రీన్ ఒడిసిపట్టాడు. కానీ బంతి నేలను తాకినట్లుగా ఉందని ఇంగ్లండ్ అభిమానులు విమర్శలు గుప్పించారు. ఇప్పుడు లార్డ్స్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లోను క్యాచ్ వివాదం పునరావృతమైంది. ఆసీస్ ఆటగాడు స్టీవ్ స్మిత్ పట్టిన క్యాచ్‌పై ఇంగ్లండ్ అభిమానులు ఆగ్రహోద్రులవుతున్నారు.తొలి ఇన్నింగ్స్ లో ఆసీస్ 416 పరుగులు చేసి, ఆలౌట్ అయింది. ఆ తర్వాత ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ రెండో రోజు ఆటలో రెండు వికెట్లు కోల్పోయి 207 పరుగులు చేసింది. ఇంగ్లండ్ బలమైన స్థితిలోనే ఉంది. కానీ ఆ తర్వాత వరుసగా రెండు వికెట్లు కోల్పోయింది. డకెట్ 98 పరుగుల వద్ద ఔటై, సెంచరీ మిస్ చేసుకోగా, జోరూట్ 10 పరుగులకే ఔటయ్యాడు. రూట్ క్యాచ్ విషయంలో థర్డ్ అంపైరింగ్‌పై విమర్శలు వచ్చాయి.స్టార్క్ వేసిన బంతిని జోరూట్ ఎదుర్కొనే క్రమంలో బ్యాక్ వర్డ్ స్క్వేర్ వద్ద ఉన్న స్మిత్ చేతికి చిక్కాడు. క్యాచ్ అందుకున్న విధానంపై అనుమానం ఉండటంతో ఫీల్డ్ అంపైర్లు థర్డ్ అంపైర్ నిర్ణయానికి వదిలేశారు. పరిశీలించిన థర్డ్ అంపైర్ ఔట్ గా ప్రకటించాడు. కానీ రీప్లేలో బంతి నేలను తాకుతున్నట్లు ఉందని, ఔట్ ఇవ్వడం సరికాదని ఇంగ్లండ్ అభిమానులు మండిపడుతున్నారు.

# మధ్యతరగతి ప్రజలకు కేంద్రం అదిరే శుభవార్త.




కేంద్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. అదిరిపోయే ప్రకటన చేసింది. మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగే నిర్ణయం తీసుకుంది. దీని వల్ల చాలా మందికి బెనిఫిట్ కలుగుతుందని చెప్పుకోవచ్చు.మోదీ సర్కార్ తాజాగా స్మాల్ సేవింగ్ స్కీమ్స్‌పై వడ్డీ రేట్లు పెంచేసింది. చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో డబ్బులు దాచుకోవాలని భావించే వారికి ఇది ఊరట కలిగించే అంశం అని చెప్పుకోవచ్చు.గతంలో ఇకపై స్మాల్ సేవింగ్ స్కీమ్స్‌లో ఇన్వెస్ట్ చేసే వారికి అధిక రాబడి లభిస్తుందని చెప్పుకోవచ్చు. భారత ప్రభుత్వం జులై సెప్టెంబర్ కాలానికి సంబంధించి తాజాగా వడ్డీ రేట్లు పెంచేసింది. అంటే రేపటి నుంచి ఈ కొత్త వడ్డీ రేట్లు వర్తిస్తాయి.సేవింగ్ స్కీమ్స్‌పై వడ్డీ రేటు పెంపు అనేది 30 బేసిస్ పాయింట్ల వరకు ఉంది. స్కీమ్ ప్రాతిపదికన వడ్డీ రేటు పెంపు మారుతుంది. తాజా వడ్డీ రేట్లు పెంపు నేపథ్యంలో ఇప్పుడు సేవింగ్ స్కీమ్స్‌పై 4 శాతం నుంచి 8.2 శాతం వరకు వడ్డీ లభిస్తోంది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజాగా స్మాల్ సేవింగ్ స్కీమ్స్‌పై వడ్డీ రేట్ల పెంపు అంశాన్ని ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి సేవింగ్ స్కీమ్స్‌పై వడ్డీ రేట్లను సవరిస్తూ వస్తుంది.ఐదేళ్ల రికరింగ్ డిపాజిట్లపై గరిష్టంగా వడ్డీ రేటు పెరిగింది. ఇప్పుడు ప్రజలు రికరింగ్ డిపాజిట్లపై 6.5 శాతం వడ్డీ రేటు పొందొచ్చు. ఇది వరకే ఈ వడ్డీ రేటు 6.2 శాతంగా ఉంది.అలాగే ఏడాది టర్మ్ డిపాజిట్లపై వడ్డీ రేటు 10 బేసిస్ పాయింట్లు పైకి చేరింది. దీంతో ఇప్పుడు ఈ రేటు 7 శాతానికి చేరింది. ఇది వరకు వడ్డీ రేటు 6.9 శాతంగా ఉంది. అయితే మూడేళ్ల, ఐదేళ్ల డిపాజిట్లపై అయితే వడ్డీ రేట్లు స్థిరంగానే ఉన్నాయి. 7 శాతంగా, 7.5 శాతంగా వడ్డీ రేట్ల కొనసాగుతున్నాయి.అంతేకాకుండా పీపీఎఫ్ స్కీమ్‌పై కూడా వడ్డీ రేటు 7.1 శాతంగానే ఉంది. అలాగే సేవింగ్స్ డిపాజిట్లపై కూడా వడ్డీ రేటు 4 శాతం వద్దనే స్థిరంగానే కొనసాగుతోంది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎన్ఎస్‌సీ) స్కీమ్‌పై కూడా వడ్డీ రేటు 7.7 శాతంగానే స్థిరంగా ఉంది. అలాగే సుకన్య స్కీమ్‌పై కూడా వడ్డీ రేటు 8 శాతంగా ఉంది.మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్‌పై కూడా వడ్డీ రేటు 7.4 శాతంగానే కొనసాగుతోంది. కిసాన్ వికాస్ పత్ర పథకంపై వడ్డీ రేటు 7.5 శాతంగా, సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్‌పై 8.2 శాతంగా నిలకడగా ఉంది. కొత్త రేట్లు జూలై 1 నుంచి అమలులోకి వస్తాయి.

## బీజేపీ కీలక సమావేశం.. ఐదు రాష్ట్రాల్లో మార్పులు ఉంటాయా?




ఢిల్లీ: పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు, సాధారణ ఎన్నికలకు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీ స్పీడ్ పెంచింది. ఇందులో భాగంగానే నేడు ఢిల్లీలో బీజేపీ సంస్థాగత వ్యవహారాలపై కీలక సమావేశం తలపెట్టింది.ఈ సమావేశంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శులు, అన్ని రాష్ట్రాల ఇంఛార్జ్‌లు, మోర్చాల అధ్యక్షులు, మోర్చాల ఇంఛార్జ్‌లతో జేపీ నడ్డా, అమిత్ షా, బీఎల్ సంతోష్ సమావేశం కానున్నారు.కాగా, ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, సంస్థాగత అంశాలు, 2024 సార్వత్రిక ఎన్నికలు, ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలపై చర్చ జరుగనుంది. బీజేపీ కేంద్ర కార్యాలయంలో ఈరోజు సాయంత్రం వరకు రెండు దఫాలుగా ఈ సమావేశం కొనసాగుతుంది. మొదట జాతీయ ప్రధాన కార్యదర్శులతో తర్వాత మోర్చాల అధ్యక్షులతో పార్టీ పరిస్థితులపై అధిష్టానం చర్చించనుంది.ఇదిలా ఉండగా.. ఈ సమావేశంలోనే మోదీ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పూర్తైన సందర్భంగా బీజేపీ చేపట్టిన మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఆయా రాష్ట్రాల్లో చేపట్టిన కార్యక్రమాల వివరాలను అధిష్టానానికి నేతలు.. ఒక నివేదిక రూపంలో సమర్పించనున్నారు. ఎన్నికలు జరగనున్న తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మిజోరంలో రాజకీయ పరిస్థితులపై ప్రత్యకంగా చర్చించనున్నట్టు సమాచారం. ఎన్నికల వ్యూహాలు, క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై నేతలకు బీజేపీ పెద్దలు దిశా నిర్దేశం చేయనున్నారు.

## భారీ భద్రత నడుమ ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్ర


సుప్రసిద్ధ అమర్‌నాథ్ యాత్ర ఈరోజు(శనివారం) నుంచి ప్రారంభమైంది. ఆగస్టు 31వ తేదీ వరకూ అమర్‌నాథ్ యాత్ర కొనసాగనుంది దీనికి సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు భద్రతా దళాలను కట్టుదిట్టం చేశారు.దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయాల్లో 3,880 మీటర్ల ఎత్తున ఉన్న అమర్‌నాథ్ పుణ్యక్షేత్రం దర్శనలో భాగంగా భక్తులు మంచుతో కూడిన శివలింగాన్ని దర్శించుకోనున్నారు.మొత్తంగా 62 రోజుల పాటు సాగే ఈ యాత్రలో పాల్గొనేందుకు ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్న భక్తులకు రెండు మార్గాల ద్వారా అమర్‌నాథ్ గుహకు చేరుకోనున్నారు. మొదటి మార్గంలో వెళ్లేవారు షెహల్గావ్ నుంచి పంచతరుణికి వెళ్లి.. అక్కడ నుంచి అమర్‌నాథ్ గుహకు చేరుకుంటారు. రెండో మార్గంలో వెళ్లే వారు శ్రీనగర్ నుంచి బాల్తాల్‌కు వెళ్లి అక్కడ నుంచి సుమారు 14 కి.మీ పయనించి మంచు లింగాన్ని దర్శించుకుంటారు. అమర్ నాథ్ యాత్రకి ఐటీబీపీ దళాలు భారీ భద్రత కల్పిస్తున్నాయి.

# ఈ కాలం కళాకారుడు...




తెలుగు నేల మీద ఎనభయో దశకం తర్వాత విస్మరణకు గురైన సామాజిక సమూహాల నుంచి కవులు, కళాకారులు, మేధావులు ఎదిగివచ్చారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక నిర్మాణంలోని అసమానతల మీద సంవాదానికి దిగారు. సాహిత్య, సాంస్కృతిక రంగాలలో ఘనీభవించిన వాతావరణాన్ని కదలబార్చారు. మార్క్స్, అంబేద్కర్ సైద్ధాంతిక నేపథ్యం నుంచి పొందిన వీరి అధ్యయన సంస్కారం సాహిత్య నిర్మాణాన్ని ప్రశ్నించింది. సాహిత్య ఇతివృత్తం మీద మాత్రమే కాకుండా శ్కెలి శిల్పం మీద కూడా చర్చ మొదల్కెన కాలమది. ఈ క్రమంలో మార్జినల్కెజ్డ్ వర్గాల భాషను, సౌందర్యాన్ని సాహిత్య, సాంస్కృతిక రంగాలకు పరిచయం చేసారు. ఇదంతా సమాజం యధాతథస్థితి నుంచి ప్రగతి వైపు ప్రయాణించడానికి దోహదపడిరది. అయితే ఈ సంవాదానికి మూలమైన వ్యక్తులు తమ జీవితాల నుంచి అర్ధాంతరంగా నిష్క్రమించారు. ఈ అరుద్కెన వ్యక్తుల మరణం ఆ సమాజానికే తీరని లోటు. మద్దూరి నగేష్‌బాబు, పైడి తెరేష్‌బాబు, కలేకూరి ప్రసాద్, మద్దెల శాంతయ్య, పాటమ్మ భిక్షపతి, ఎర్ర ఊపాలి.... ఇప్పుడు సాయిచంద్.సాయిచంద్ ఈ కాలానికి అరుదుగా లభించిన వాగ్గేయకారుడు. ఉమ్మడి పాలమూరు జిల్లా అమరచింత గ్రామంలో జన్మించాడు. కూతపెట్టు దూరంలో కృష్ణా నది మీద నిర్మించిన జూరాల ప్రాజెక్టు ఉంటుంది. కానీ గొంతులోకి నీళ్లు దిగని ప్రాంతంలో పుట్టాడు. 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో నిరాశకు గురైన యువత ఆనాడు నక్సల్బరీ మార్గాన్ని ఎంచుకున్నది. ఇలాంటి అనేక ప్రభావాలలో సాయిచంద్ తండ్రి వెంకట్రాములు విప్లవ విద్యార్థి ఉద్యమానికి ఆకర్షితుడు అయ్యాడు. ఎమర్జెన్సీ తెచ్చిన చీకటి కాలాన్ని దాటుకొని వెంకట్రాములు విప్లవ స్వప్నాన్ని కన్నాడు. తెలుగు నేలలో ఆట, పాట మీద కొనసాగిన తీవ్ర నిర్బంధ కాలంలో సాంత్వన కోసం అరుణోదయ కళాసంస్థలో చేరాడు. వెంకట్రాములు తండ్రి మాల చెన్నప్ప కోలాటం కళాకారుడు. తండ్రి గాత్రాన్ని సొంతం చేసుకున్న వెంకట్రాములు పుట్టుకతో వచ్చిన గాత్రానికి విప్లవాన్ని జోడించి విప్లవ కళాకారుడిగా మారాడు. ఇట్లా తాత, తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ సాయిచంద్ బాల్యంలోనే కళాకారుడిగా రూపొందాడు. పై చదువుల కోసం హైదరాబాద్‌కు వచ్చి ప్రగతిశీల విద్యార్థి సంఘంలో భాగమయ్యాడు. అధ్యయనం, ఆచరణ కలపోతగా విప్లవ సంప్రదాయాన్ని ఎత్తిపట్టాడు. కానూరి తాత, గద్దర్, రామారావు, గోరటి వెంకన్న, విమల, నాగన్న అందించిన చ్కెతన్యంతో పాటలోని రహస్యాన్ని తెలుసుకోగలిగినాడు.దళిత సమాజం నుంచి ఎదిగిన సాయిచంద్ కంఠానికి మంద్రస్థాయిలో కూడా వీరరసాన్ని పలికించటం తెలుసు. శ్రోతకు ఏ రూపంలో సందేశాన్ని అందించాలో తెలుసు. ఉత్పత్తి వర్గాల భాషకు సౌందర్యాన్ని జోడించి విప్లవ కాల్పనికతను ప్రవేశపెట్టిన కవుల వారసత్వాన్ని సాయి పాటలోకి ప్రవేశపెట్టాడు. గాత్రానికి పరిమితం కాకుండా కవిత్వ రచన వైపు దృష్టిపెట్టి పరిణతి సాధించాడు. ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాచ్య కళాశాలలో ఎం.ఏ తెలుగు చదివిన కాలంలో సాహిత్య నిర్మాణ సూత్రాలను అభ్యసించాడు. ఆ పరిజ్ఞానంతో పాట కవిత్వాన్ని పండించాడు. ఈ సందర్భంలోనే తెలంగాణ నేలమీద రాజకీయ పరిణామాలు వేగవంతమయ్యాయి. ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష సాహిత్య, సాంస్కృతిక స్థాయిలో కూడా వ్యక్తం కావటం మొదలయ్యింది. ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటు విషయంలో సైద్ధాంతిక పరిమితులను కొన్ని రాజకీయ నిర్మాణాలు అనివార్యంగా దాటి తెలంగాణ సందోహంలోకి రాకతప్పలేదు. ఈ నేపథ్యంలోనే సాయిచంద్ తెలంగాణ పాటను ఎత్తుకున్నాడు.విప్లవ సాంస్కృతికోద్యమంలో గూడ అంజయ్య రాసిన ఊరు మనదిరా పాటకు విస్తృత ప్రాచుర్యం కల్పించింది గద్దర్ కనుక చాలా రోజుల వరకు ఆ పాట రచయిత గద్దరే అనుకొనేవారు. ఇలాంటి మరో పోలిక తెలంగాణ ఉద్యమంలో కనిపిస్తుంది. మిట్టపల్లి సురేందర్ రాసిన 'రాతి బొమ్మల్లోన కొలువైన శివుడా' అనే పాట సాయిచంద్ కంఠం నుంచే ప్రాచుర్యంలోకి వచ్చింది. కనుక ఈ పాట రచయిత సాయిచందే అనేకునేవారు ఇప్పటికీ ఉన్నారు. సురేందర్ ఆ పాటను విప్లవోద్యమం నేపథ్యం నుంచి రాసాడు. కానీ తెలంగాణ ఉద్యమ కాలంలో యువత స్వయం హననం చేసుకుంటున్న సందర్భానికి అన్వయించి సాయిచంద్ పాడేవాడు. ఆ పాటను విన్నంతసేపు శ్రోతలందరూ దుఃఖానికి లోనవుతారు. ఈ శక్తి పాట రాసిన సురేందర్ కలానికి ఎంత ఉందో, పాడిన సాయిచంద్ గళానికి కూడా అంతే ఉంది. విప్లవోద్యమ సందర్భంలో లక్షలాది మందిని కదలకుండా కూర్చోబెట్టే శక్తి గద్దర్ పాటకు ఉండేది. బహుజనోద్యమ సమయంలో మాష్టార్జీ ఆ క్రెడిట్‌ను పొందాడు. ఇక వర్తమానంలో అధికార బీఆర్ఎస్ పార్టీ సభలకు వచ్చిన లక్షలాది ప్రజలను గంటల కొద్ది కూర్చోబెట్టగలిగిన శక్తి సాయిచంద్ గళానికి ఉంది. అందుకే సాయి ఈ కాలపు కళాకారుడు.సాయిచంద్ కేవలం పాటలు పాడేవరకు పరిమితం కాలేదు. ఆయన పాట కవి కూడా. బాల్యంలోనే తల్లిని కోల్పోయి, పాటకు దగ్గరైన సాయికే తల్లి ప్రేమ విలువ అందరి కంటే ఎక్కువ తెలుసు. 'అనురాగాల పల్లవి అమ్మ ప్రేమ/మమతల కోవెల మణిదీపం మాతృమూర్తి' అని రాయటంలోనే అతని మాతృప్రేమ వ్యక్తమయ్యింది. పాటలోని పాదాలను ఒదుపుగా రాయగల్గటం ఆయనకే సాధ్యమేమో అనిపించేటట్లు పాటను అల్లాడు. ఒక పాదం తర్వాత మరో పాదాన్ని బరువెక్కించి శ్రోతల హృదయాన్ని జలగీతం చేసే శక్తి అతని కలానికి ఉంది. కడుపు నెలపొదుపై పూసి, గర్భసంచిని ఊగే ఊయలగా మార్చిన తల్లి ఔన్నత్యాన్ని శిఖరాయమానం చేసాడు. తెలంగాణ పల్లెను తెల్లని మల్లెపూవుతో పోల్చిన ఈ కవి, కష్టమంతా కడుపులో దాచుకొని నవ్వులను వెదజల్లే నాన్న గురించి కూడా పాటను అల్లాడు. విప్లవం, ప్రత్యేక తెలంగాణ, మానవ సంబంధాల మీదే కాకుండా, కుల వివక్ష మీద కూడా అనేక పాటలు రాసాడు. కులం గోత్రాన్ని ప్రశ్నించాడు. వాటి శాస్త్రీయత ఏమిటో నిరూపణకు రమ్మని సామాజిక సంవాదానికి దిగాడు.సాయిచంద్ సున్నిత మనస్సు కలిగిన కవి. మలినమైపోతున్న మానవ సంబంధాలను నిలబెట్టుకోవడానికి తపించేవాడు. మనిషిని మనిషిగా ప్రేమించి గౌరవించే విలువకు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చాడు. మనిషి మాయమైపోతున్న కాలంలో సాయిచంద్ లాంటి అరుద్కెన వ్యక్తిత్వం కోసం తపించవలసిన రోజొకటి వస్తుందేమో! జూల్కె ఒకటో తేది నుంచి నేను దేశవ్యాపితంగా ఉన్న విశ్వవిద్యాలయాల తెలుగు ప్రొఫెసర్లకు పునఃశ్చరణ తరగతులను ఓయూలో నిర్వహిస్తున్నాను. ఆ తరగతులలో సాయిచంద్ జూల్కె మూడున రిసోర్స్ పర్సన్‌గా హాజర్కె 'మౌఖికపాట%--% సామాజిక జీవితం' అనే అంశం మీద ఉపన్యసించవలసి ఉండింది. అంతలోపే ఆయన పాట ఆగిపోయింది. ఇప్పుడు రాతిబొమ్మల్లోన కొలువైన శివుడిని ప్రశ్నించే గొంతు కోసం ఆశగా ఎదురుచూస్తూ...

# పుతిన్ స్వయంకృతం



రష్యాకిరాయి సైన్యం 'వాగ్నర్' ఎంత భయంకరమైనదో ఉక్రెయిన్ యుద్ధంలో అత్యంత కీలకమైన బఖ్మూత్ నగరాన్ని అది స్వాధీనం చేసుకున్నప్పుడు ప్రపంచానికి తెలిసింది. ప్రాణాలకు తెగించి పోరాడటమే కాక, వాగ్నర్ సృష్టించిన విధ్వంసం, అరాచకాలు అంతా ఇంతా కాదు. ఒక్క వాగ్నర్ సైనికుడు పదిమంది రష్యన్ సైనికుల పెట్టు అన్న వ్యాఖ్యలు కూడా అప్పట్లో వినబడ్డాయి. వాగ్నర్ అధినేత ప్రిగోజిన్ తిరుగుబాటు సందర్భంలో రష్యా అధ్యక్షుడు తన ప్రసంగంతోనూ వ్యాఖ్యలతోనూ స్వయంగా ఆ ప్రైవేటు సైన్యం శక్తిని మరింత స్పష్టం చేశారు. వందలకిలోమీటర్ల దూరంనుంచి ఓ పాతికవేలమంది తరలివస్తుంటే, అత్యంత శక్తిమంతమైన సైన్యం తన గుప్పిట్లో ఉన్న దేశాధ్యక్షుడు మాస్కోలో ఇంతగా వొణికిపోతున్నారేమిటి? అని ఆశ్చర్యపోయేట్టుగా ఉంది పుతిన్ ప్రవర్తన. మాస్కోను ప్రిగోజిన్ స్వాధీనం చేసుకోవడం ఎంతోదూరంలో లేదని, పుతిన్ పని అయిపోయిందని పాశ్చాత్యదేశాల సంతోషం ఎక్కువకాలం నిలవలేదు. కొద్దిగంటల్లోనే వాగ్నర్ సైనికులు వెనక్కుపోయారు. ఈ వ్యవహారంలో పుతిన్ ఓడినట్టా, గెలిచినట్టా అన్నది అటుంచితే, వాగ్నర్ అధినేత ఏ కారణం వల్లనో ఉపశమించారు, పుతిన్ సన్నిహిత పాలకుడున్న బెలరూస్‌లో ప్రస్తుతానికి నిక్షేపంగా ఉన్నారు.రష్యాను ఢీకొట్టగలిగే శక్తి తనకు ఉందని వాగ్నర్ అధినేత నిజంగానే నమ్మారా, పుతిన్‌ను దించి, అధికారాన్ని స్వాధీనం చేసుకోవడం అంత సులువైన విషయమా అన్న ప్రశ్నలకు ఎవరికి నచ్చిన సమాధానం వారు చెప్పుకోవచ్చు. కానీ, ఈ కష్టకాలంలో చైనా, ఉత్తరకొరియా వంటివి రష్యా అధినేతకు బాహాటంగానే బాసటగా నిలబడిన నేపథ్యంలో, తన ఆగ్రహావేశాలు నిరుపయోగమైనవని ప్రిగోజిన్ గ్రహించివుంటారు. తిరుగుబాటును అంతే వేగంగా చల్లార్చడానికి రష్యా తెరవెనుక ప్రయత్నాలు ఉపకరించాయి. ప్రిగోజిన్ మీద రష్యా రక్షణమంత్రి కక్షకట్టారని, తమకు సకాలంలో ఆయుధాలు చేరకుండా నష్టం చేకూర్చిన ఆయన ఇప్పుడు ఏకంగా మిసైల్ దాడితో రెండువేలమందిని బలితీసుకున్నారని ఆగ్రహిస్తున్న వాగ్నర్‌ను ఉపశమింపచేయడానికి రష్యా అధినేతన.ుంచి నిర్దిష్టమైన హామీలు లభించాయి. దేశద్రోహులు, వెన్నుపోటుదారులు అంటూ తీవ్రాతితీవ్రమైన విమర్శలు చేసినవారిపై పుతిన్ అన్ని కేసులూ ఎత్తివేసి, వారిని బహుమానాలతో సత్కరించాలని నిర్ణయించారు. సైనిక తిరుగుబాటుకు పాల్పడ్డాడన్న ఆరోపణపై ఇరవైయేళ్ళకుపైగా రష్యా జైళ్ళలో మగ్గవలసిన ప్రిగోజిన్ బెలరూస్ అధ్యక్షుడు లుకషెంకో అతిథ్యంలో సేదదీరుతున్నారు. తన వైరం రష్యన్ సైన్యంతోనే కానీ, పుతిన్‌ను గద్దెదించాలన్న ఆలోచన తనకు లేదని చెబుతున్నాడు. గతంలో పుతిన్ పక్షాన బెలరూస్‌ను ముప్పుతిప్పలు పెట్టిన వాగ్నర్ ఇకపై అక్కడనుంచి కూడా కార్యకలపాలు నిర్వహించే అనుమతులు సంపాదించుకుంది. పుతిన్‌కు బెలరూస్ అధ్యక్షుడు లుకషెంకో అత్యంత సన్నిహితుడు. రష్యా తన కీలకమైన అణ్వాయుధాలను అక్కడకు తరలించేస్థాయిలో ఈ సాన్నిహిత్యం ఉన్నది. పుతిన్‌మీద తిరుగుబాటు తనకు, తనదేశానికి కూడా ప్రమాదమే కనుక, అది పాశ్చాత్యదేశాల దురాక్రమణలకు మరింత అవకాశం ఇస్తుంది కనుక పుతిన్ పక్షాన లుకషెంకో రంగప్రవేశం చేసి పరిస్థితులను చక్కదిద్దారు.ప్రిగోజిన్ తిరుగుబాటు ఆదిలోనే ఆగిపోయినా పుతిన్‌కు ఇది మాయనిమచ్చ. సైన్యం చేతుల్లో భద్రంగా ఉండాల్సిన శక్తిమంతమైన ఆయుధాలను కిరాయిమూకలకు ఇచ్చి మరొకదేశంమీదకు ఎగదోసిన ఫలితం ఇది. క్షిపణులతో సహా ప్రమాదకరమైన ఆయుధాలు చేబూనిన ఆ కిరాయిమనుషులు తన శత్రువులను ఊచకోతకోసినప్పుడు సంతోషించిన పుతిన్, తనపైనే ఎదురుతిరిగేసరికి వొణికిపోవలసి వచ్చింది. వ్యూహాల్లోనూ, తెగింపులోనూ, దాడి తీరులోనూ తమ సైనికులను మించిపోయినవారు దారిమధ్యలో ఎటువంటి ప్రతిఘటనా లేకుండా ఒక్కొక్కనగరాన్ని సునాయాసంగా దాటివస్తుంటే భయంతో కంపించిపోవలసివచ్చింది. వరుస పరాజయాల తరువాత తనకు బఖ్మూత్ విజయాన్ని సమకూర్చిపెట్టినవారిని ఇకపై నమ్మలేని, ఉక్రెయిన్‌పై యుద్ధానికి వాడుకోలేని స్థితిలోకి పుతిన్ జారుకున్నారు. కేవలం కొద్దిగంటల ప్రిగోజిన్ తిరుగుబాటు పుతిన్ సహా దేశ సైనికరంగంలోని బలహీనతలను బట్టబయలు చేసింది. ఉక్రెయిన్ యుద్ధం సృష్టిస్తున్న అనేక విపత్కరపరిణామాల్లో ఇదీ ఒకటి. యుద్ధంలో పైచేయి సాధించడానికి ఉభయపక్షాలూ అడ్డదారులు తొక్కుతున్న తరుణంలో దానికి సత్వరమే స్వస్తిపలకడం అవసరం.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com